Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారము

V A S BHASKAR
+91 9063233197
yas.bhaskar@yahoo.co.in
EPF
ESIC
LABOUR OFFICE
PSARA LICENCES
CLIENT AUDITS
SECURITY SERVICES
PAYROLL
SUPARTAJA ASSOCIATES

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 142 విశాఖపట్నం, 14 మార్చి 2024 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

ఎన్నికల నిర్వహణకు మేము సిద్ధం..: సీఈసీ రాజీవ్ కుమార్

జమ్మూ: ఎలక్టోరల్ బాండ్ల వివరాలను గడువులోగా బహిర్గతం చేస్తామని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ వెల్లడించారు. ఎస్‌బీఐ నుంచి ఆ సమాచారం అందిన విషయాన్ని ధ్రువీకరించారు. సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం, మార్చి 15 సాయంత్రంలోగా వీటిని ఈసీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాల్సి ఉంది. ఇందుకు సంబంధించి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇప్పటికే ఈసీకి నదరు డేటాను అందించింది.

"2024 లోకసభ ఎన్నికలకు మేం సిద్ధంగా ఉన్నాం. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా చూస్తాం. ఈ ప్రజాస్వామ్య పండగలో ప్రతి ఒక్కరూ ఎంతో ఆసక్తిగా పాల్గొనాలని జమ్మూ కశ్మీర్‌తో సహా దేశవ్యాప్తంగా ఉన్న ఓటర్లందరికీ విజ్ఞప్తి చేస్తున్నా" అని సీఈసీ రాజీవ్‌కుమార్ పేర్కొన్నారు. తప్పుడు వార్తలపై ఎప్పటికప్పుడు స్పందించేందుకు గాను ప్రతీ జిల్లాలో ఒక సోషల్ మీడియా సెల్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అభ్యర్థులందరికీ సరైన భద్రత సమకూర్చడంతోపాటు కేంద్ర బలగాలను దింపుతామన్నారు. జమ్మూ కశ్మీర్‌లో ఆన్‌లైన్ నగదు బదిలీ పైనా పర్యవేక్షణ ఉంటుందన్నారు.

'మార్చి 12 నాటికి ఎస్‌బీఐ ఎలక్టోరల్ బాండ్ల డేటా అందించాల్సి ఉంది. అది మాకు చేరింది. ప్రజలకు అన్ని వివరాలు వెల్లడిస్తాం. కమిషన్ అనేది పారదర్శకతకు ఎప్పుడూ అనుకూలమే. గడువులోగా దాన్ని బహిర్గతం చేస్తాం' అని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ వెల్లడించారు. జమ్మూకశ్మీర్‌లో లోక్‌సభ ఎన్నికల సంసిద్ధతపై సమీక్ష నిర్వహించిన అనంతరం మీడియాతో మాట్లాడారు.

గత దశేళ్లలో 22,217 ఎన్నికల బాండ్ల జారీ: సుప్రీంకు ఎస్‌బీఐ అఫిడవిట్

సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం, ఎన్నికల బాండ్లకు సంబంధించిన వివరాలను కేంద్ర ఎన్నికల సంఘానికి మార్చి 12న ఎస్‌బీఐ అందజేసింది. ఏప్రిల్ 1, 2019 నుంచి ఈ ఏడాది ఫిబ్రవరి 15 వరకు

(మిగతా 2లో)

అంతర్జాతీయ స్థాయిలో విశాఖ అభివృద్ధే మా ధ్యేయం : వైవి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విజన్ విశాఖే ధ్యేయంగా విశాఖ నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి సంకల్పమని రాజ్యసభ సభ్యులు, ఉత్తరాంధ్ర జిల్లాల సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అధ్యక్షతన వీఎంఆర్డిఏ చిల్డ్రన్ ఎరీనాలో నిర్వహించిన జీవీఎంసీ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు.

ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు మాట్లాడుతూ విశాఖ అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచనల మేరకు విజన్ విశాఖే ధ్యేయంగా జీవీఎంసీ పరిధిలో అన్ని నియోజకవర్గాలలో సుమారు 147 కోట్ల వ్యయంతో 423 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశామన్నారు. విశాఖ నగరాభివృద్ధికి శ్రీకారం చుట్టిన స్వర్గీయ ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హైదరాబాదు లాంటి నగరంగా విశాఖను తీర్చి దిద్దేందుకు ఆనాడే ప్రణాళికలు సిద్ధం చేసి అభివృద్ధి చేశారని తెలిపారు. రాష్ట్రం విడిపోయాక రాష్ట్రంలో ఏకైక పెద్ద నగరంగా విశాఖ నగరమైనందున దీనిని ముఖ్యమంత్రి మరింత అభివృద్ధి చేస్తున్నారన్నారు. విశాఖ నగర పరిపాలన రాజధానిగా చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారని తెలిపారు. 2019 ముందు, తర్వాత విశాఖ అభివృద్ధిని గ్రహించాలని, పేదరిక నిర్మూలనకు ముఖ్యమంత్రి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని ఇంటి పద్దతి విద్య వైద్యం లాంటి పథకాలు అందించడం, పోర్టులు, ఫిషింగ్ హార్బర్, భోగాపురం ఎయిర్ పోర్ట్ అభివృద్ధి, సౌత్ ఇండియాలోనే అతిపెద్ద ఇన్ ఆర్బిట్ మాల్ నిర్మించడం కార్యక్రమాలు ముఖ్యమంత్రి చేపట్టారన్నారు. ముఖ్యమంత్రి రాబోవు ఎన్నికలలో మరలా ముఖ్యమంత్రి చేస్తే విశాఖ నగరంలో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని తెలిపారు

అనంతరం నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాజ్యసభ సభ్యులు వైయస్ సుబ్బారెడ్డి ఆలోచనలు, సూచనల మేరకు విశాఖ నగరాన్ని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దేందుకు నగరంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. నగరంలో ప్రజలకు ఆహ్లాదం కొరకు 146 పార్కులు అభివృద్ధి చేశామని, పలు జంక్షన్లను ఆధునికరించామని, మాతనంగా 20 "బస్సు బే" లను అభివృద్ధి చేశామని తెలిపారు. కౌన్సిల్ ఏర్పడిన తర్వాత నగర ప్రజలకు మౌలిక వసతులు అందించేందుకు వార్డు కార్పొరేటర్ల సహకారంతో ప్రతి వార్డును అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. విశాఖ నగరంలో అన్ని వార్డులను అభివృద్ధికి ముఖ్యమంత్రి నిత్యం సహకార మందిస్తున్నారన్నారు.

తదుపరి దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ జగదాంబ జంక్షన్ నుండి పోస్ట్ ఆఫీస్ వరకు ఉన్న రోడ్డు చాలా ఇరుకుగా ఉండేదని ఆంబులెన్స్ వెళ్లేందుకు కూడా చోటు ఉండేది కాదని ముఖ్యమంత్రి సహకారంతో ఈ రోడ్డును విస్తరించడం జరిగిందని విస్తరణలో

(మిగతా 2లో)

ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలబడాలి.. అర్థం చేసుకోండి : బాబు

అమరావతి: తెదేపా హయాంలో ద్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి మహిళల్లో చైతన్యం తీసుకొచ్చామని.. ఇప్పుడు అవి ప్రచారానికి ఆదర్శమయ్యాయని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. ఉండవల్లిలోని తన నివాసంలో 'కలలకు రెక్కలు' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తెదేపా కూటమి అధికారంలోకి రాగానే 'మహాశక్తి' కింద ఇదు కార్యక్రమాలు తీసుకొస్తామన్నారు. 'తల్లికి వందనం' పేరుతో ఏడాదికి రూ.15 వేలు ఇవ్వనున్నట్లు చెప్పారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు వచ్చాయంటే ఎన్టీఆర్ చొరవే అని వివరించారు. తెదేపా హయాంలో 22 కొత్త పథకాలు తీసుకొచ్చినట్లు గుర్తుచేశారు. ఒకప్పుడు ఐటీ అని తానంటే అందరూ నవ్వారని.. ఇప్పుడు ఆ రంగంలో ప్రపంచమంతా మనవాట్లు ఉన్నారన్నారు.

"తెదేపా హయాంలో ఉద్యోగాలు, కళాశాల సీట్లలో రిజర్వేషన్లు తీసుకొచ్చాం. ఆడబిడ్డలకు రిజర్వేషన్లతో ప్రస్తుతం మగవారితో సమానంగా పని చేస్తున్నారు. మెరుగైన అవకాశాలిచ్చి మరింత

(మిగతా 2లో)

ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ రద్దు చేస్తూ హైకోర్టు కీలక తీర్పు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ పరీక్షపై రాష్ట్ర హైకోర్టు బుధవారం (మార్చి 13) కీలక తీర్పు వెలువరించింది. ఈ పరీక్షను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జవాబు పత్రాలను మాన్యువల్‌గా (చేతితో దిద్దడం) రెండుసార్లు మూల్యాంకనం చేశారంటూ కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. మొదటిసారి దిద్దిన ఫలితాలను తొక్కిపెట్టి, రెండోసారి సమాధాన పత్రాలను దిద్దించి నచ్చిన వారిని ఎంపిక చేసి ఏపీపీఎస్సీ ఫలితాలు ప్రకటించినట్లు ఆరోపించారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు ఈ రోజు తీర్పు వెల్లడించింది. మెయిన్స్ జవాబు పత్రాలను రెండవసారి, మూడవసారి మూల్యాంకనం చేయడం చట్టవిరుద్ధమని హైకోర్టు పేర్కొంది. ఈ క్రమంలో మెయిన్స్‌లో ఎంపికైన అభ్యర్థుల జాబితాను రద్దు చేసింది.

ఆ పరీక్షను మళ్లీ నిర్వహించాలని కోర్టు ఆదేశించింది. పరీక్ష నిర్వహణ, ఎంపిక ప్రక్రియను వచ్చే 6 నెలల్లోపు పూర్తిచేయాలని ఉన్నత న్యాయ స్థానం స్పష్టం చేసింది. కాగా ఏపీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు 2020 డిసెంబర్ 14 నుంచి 20 వరకు కమిషన్ నిర్వహించింది. ఈ పరీక్ష ఫలితాలు 2021 ఏప్రిల్‌లో ప్రకటించింది. మెయిన్స్‌లో జవాబు పత్రాలను మ్యాన్యువల్ పద్ధతిలో మళ్లీ మళ్లీ మూల్యాంకనం చేశారని, అయితే ఆ విషయాలను గోప్యంగా ఉంచినట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో మెయిన్స్ పరీక్షను రద్దు చేయాలని కొందరు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించగా.. ఈ పరీక్షను రద్దు చేస్తూ కోర్టు తాజాగా తీర్పు ఇచ్చింది.

హైకోర్టు తీర్పును సవాల్ చేయనున్న ఏపీ ప్రభుత్వం

2018 గ్రూప్-1పై హైకోర్టు తాజాగా ఇచ్చిన తీర్పుపై అభ్యర్థులు ఆందోళన చెందవద్దని ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. ఆ నోటిఫికేషన్ కింద ఎంపికై ఇప్పటికే ఉద్యోగాలు చేసుకుంటున్నవారి ప్రయోజనాలను కాపాడుతామని హామీ ఇచ్చింది. వారి తరపున న్యాయపోరాటం చేస్తామని పేర్కొంది. హైకోర్టు తీర్పుపై అప్పీలుకు వెళ్లామని, తీర్పుపై ఎవరూ ఆందోళన చెందవల్సిన అవసరం లేదని, వారి ప్రయోజనాలను పరిరక్షిస్తామని ఓ ప్రకటనలో పేర్కొంది.

శుక్రవారం కాంగ్రెస్ బహిరంగ సభను జయప్రదం చేయండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టే "స్టీల్ ప్లాంట్ డిక్లరేషన్" బహిరంగ సభను జయప్రదం చేయండి అని సిడబ్ల్యుసి మెంబర్ గిడుగు రుద్రరాజు మరియు విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నేడు ఉక్కు నగరంలోని స్థానిక ఏఐటియుసి కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ, విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ అధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సమావేశంలో గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ ఈ పరిశ్రమ స్థాపనకు భూములు ఇచ్చిన నిర్వాసితుల భూముల విలువను పెంచింది కాంగ్రెస్ పార్టీ అని ఆయన వివరించారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలు ద్వారా స్థానిక ప్రజలతో పాటు అనేకమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని ప్రధాన లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ ఆనాడు వెనుకబడిన ప్రాంతమైన ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే ప్రధాన ఆశయంతో ఇక్కడ దీనిని స్థాపించారని ఆయన అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకోవడం మనందరి లక్ష్యంగా మారాలని ఆయన కోరారు. అందుకే ఈ అంశాన్ని తమ మేనిఫెస్టోలో పెట్టి దీనిపై ఉద్యమం చేస్తున్న వారికి సహకరిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ బహిరంగ సభలో ఈ అంశాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఏ రేవంత్ రెడ్డి గారిచే ప్రవేశపెట్టి మా చిత్తశుద్ధిని తెలియజేస్తామని ఆయన అన్నారు. రాష్ట్రంనికి జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించాల్సిన అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీలు రాష్ట్ర ప్రజలకు నష్టం చేకూరుస్తుంటే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని అందులో భాగంగానే జరుగుతున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

రాష్ట్ర పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ ఈ బహిరంగ సభను ఉక్కు నగరంలోని "త్రిష్ణ గ్రౌండ్" లో ఈ నెల 15వ తారీకు సాయంత్రం 4 గంటలకు నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. దీనిలో తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఏ రేవంత్ రెడ్డి గారు, రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు శ్రీ వైయస్ షర్మిలా రెడ్డి గారు, మేనిఫెస్టో కమిటీ సభ్యులు శ్రీ పలం రాజుగారు, రఘువీరా రెడ్డి గారు, జెడి శీలం వంటి జాతీయ నాయకులు విచ్చేసి ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన వైఖరిని తెలియజేస్తారని ఆయన అన్నారు. దీనిలో ఇండియా కూటమి సభ్యుడైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకులు పాల్గొని విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రవేశపెట్టే డిక్లరేషన్‌కు మద్దతుగా ప్రసంగిస్తారని ఆయన వివరించారు. కనుక రాష్ట్రంలోని మిగిలిన రాజకీయ పక్షాలు ఈ సమస్య

(మిగతా 2లో)

వి-శాఖపట్నం విమానాశ్రయం సలహా మండలి సభ్యునిగా జీలకర్ర నాగేంద్ర

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం విమానాశ్రయం సలహా మండలి సభ్యునిగా జీలకర్ర నాగేంద్రను నియమిస్తూ విశాఖపట్నం విమానాశ్రయం డైరెక్టర్ యస్.రాజారెడ్డి ఆదేశాలు జారీచేశారు. విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎంవీవీ సత్యనారాయణ సిఫార్సు మేరకు తనను విమానాశ్రయం సలహా మండలి సభ్యునిగా నియమించినట్లు జీలకర్ర నాగేంద్ర తెలిపారు. జీలకర్ర నాగేంద్ర వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అవిర్భావం నుండి విద్యార్థి విభాగం విశాఖపట్నం జిల్లా అధ్యక్షునిగా, రాష్ట్ర కార్యదర్శిగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సేవాలందించారు. ఈ సందర్భంగా జీలకర్ర నాగేంద్ర మాట్లాడుతూ విశాఖపట్నం విమానాశ్రయం అభివృద్ధికి తాను అన్ని విధాలా కృషి చేస్తానని, తనపై నమ్మకంతో తన నియామకానికి సహకరించిన

(మిగతా 2లో)

అప్పన్న దేవస్థానంలో అభివృద్ధి పనులు వేగవంతం చేయండి : శ్రీనుబాబు

సింహాచలం, (విశాఖ సమాచారమ్): సింహాచలం శ్రీ వరహాలక్ష్మి నృసింహ స్వామి దేవస్థానంలో పలు అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని కోరుతూ అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు కోరారు. ఈ మేరకు బుధవారం సింహగిరి పై ఆలయ ఈఓ ఎస్ శ్రీనివాస్ మూర్తిని కలిసి పలు అభివృద్ధి పనులకు సంబంధించి సుమారు గంట పాటు శ్రీను బాబు చర్చించారు.అనంతరం పలు అంశాలు కు సంబంధించి ఈఓ కు శ్రీను బాబు వినతి పత్రం అందజేశారు. తన వినతి మేరకు బంగారమ్మ ఆలయ అభివృద్ధికి రూ.35 లక్షలు కేటాయించినందుకు ఈవోకు, సహచర ధర్మకర్తల మండల సభ్యులకు శ్రీనుబాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే వరాహ పుష్కరణి రెండో వైపు రూ.38 లక్షలతో నిర్మించనున్న మూడు పుష్కర ఘాట్ పనులు వేగవంతంగా ప్రారంభించాలని కోరారు. దీనివల్ల దశదినకర్మలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని ఈఓ కి వివరించారు.. అలాగే జీవీఎంసీ నిధులు మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నందున అడవివరం స్మశానంకెళ్లే రహదారి కి అనుమతి ఇవ్వాలి అని కోరగా అందుకు ఈఓ సానుకూలము గా స్పందించి ఇప్పటి కే ఆ పని పూర్తి చేసామన్నారు.. వీటితోపాటు సింహగిరిపై తిరునామాలు. శ్రీనివాస్ నగర్ కల్యాణ మండపాల ప్రారంభోత్సవం, ప్రహ్లాద మండపం స్వాదీనం,ప్రసాద్ పథకం

(మిగతా 2లో)



(మొదటి పేజీ తరువాయిలు)

ఎన్నికల నిర్వహణకు మేము సిద్ధం.. : సీఈసీ రాజీవ్ కుమార్

మొత్తంగా 22,217 ఎన్నికల బాండ్లను జారీ చేశామని వెల్లడించింది. అందులో 22,030 బాండ్లను పలు రాజకీయ పార్టీలు ఎన్క్యాష్ చేసుకుని నిధులు తీసుకున్నాయని.. మిగతా 187 బాండ్లను నిబంధనల ప్రకారం రిడీమ్ చేసి ప్రధానమంత్రి జాతీయ సహాయనిధిలో నగదు జమ చేసినట్లు వెల్లడించింది.

ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలబడాలి.. అర్థం చేసుకోండి : బాబు

ముందుకెళ్లారు. ఉజ్వల భవిష్యత్తు కోసం ఆలోచించి ఆచరణ సాధ్యం చేసే పార్టీ తెలుగుదేశం. పిల్లల భవిష్యత్తు కోసం తెదేపా హయాంలో తీసుకొచ్చిన పథకాలతో ఎంతో మంది విదేశాలకు వెళ్లి స్థిరపడ్డారు. 'కలలకు రెక్కలు' వినూత్న కార్యక్రమం. మహిళలకు ఉండే అవకాశాలను గుర్తించి దీన్ని ప్రత్యేకంగా రూపొందించాం. నైపుణ్యాభివృద్ధి కోసం ఆడపిల్లలకు ఎంతైనా ఖర్చు పెట్టే పథకమిది. విద్యార్థినుల ఉన్నత చదువుల కోసం బ్యాంకు రుణాలు తీసుకునేలా మేం సహకరిస్తాం. వీటికి ప్రభుత్వమే వడ్డీ కడుతుంది. ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలబడాలి.. 2024 ఎన్నికల్లో జరగబోయేదిదే.

భారత్‌లో ఆర్థిక సంస్కరణల వల్ల పెట్టుబడిదారులు పెరిగారు. దేశంలో యువత అధికంగా ఉండటం కలిసొచ్చే అంశం. ప్రధాని మోదీ చెబుతున్న విశసిత్ భారత్‌ఏ2047 జరిగి తీరుతుంది. జగన్ పాలనలో జరిగిన విధ్వంసం వల్ల రాష్ట్రంలో ఏ వ్యవస్థా సక్రమంగా లేదు. రైతులు, యువత, కార్మికులు నిరుద్యోగులు ఇలా అన్ని వర్గాలు నలిగిపోయాయి. అమరావతి అభివృద్ధి చెంది, పోలవరం పూర్తయి ఉంటే రాష్ట్రానికి పరిశ్రమలు వచ్చి ఈపాటికి ఎక్కడో ఉండేవాళ్లం. విద్యా రాజధానిగా ఎదగాల్సిన రాష్ట్రం సర్వనాశనమైంది. ప్రజలు గెలవాలంటే వైకాపా ఓడి తీరాలి" అని చంద్రబాబు అన్నారు. చేయరాని తప్పులు చేసిన జగన్ తాను ఏకాకినంటున్నాడని మండిపడ్డారు. రాష్ట్ర హితం కోసమే పొత్తు పెట్టుకుని ఇచ్చి పుచ్చుకునే విధంగా వ్యవహరించామన్నారు. మూడు పార్టీల్లో ఒకరు ఎక్కువ, మరొకరు తక్కువా కాదని తేల్చి చెప్పారు. సీట్లు రాని ఆశావహులు నిరాశచెందకుండా పొత్తు ధర్మాన్ని పాటించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కష్టపడిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ ఎన్డీఏలో భాగస్వామిగా ఉండటం ఊనాటిది కాదని చంద్రబాబు తెలిపారు.

అంతర్జాతీయ స్థాయిలో విశాఖ అభివృద్ధే మా ధ్యేయం : వైవి

భాగంగా 100 కోట్ల వరకు టిడిఆర్లు ఇచ్చామని, దక్షిణ నియోజకవర్గం పరిధిలో 26, మందికి సెంటు భూమి 6000 మందికి టిడ్కో ఇళ్ళను అందించామని తెలిపారు.

ఉత్తర నియోజకవర్గం సమయకర్త కేశే రాజు మాట్లాడుతూ ఉత్తర నియోజకవర్గం అభివృద్ధిలో చాలా వెనకబడి ఉండేదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు వై వి సుబ్బారెడ్డి సూచనల మేరకు గిరి ప్రదర్శన రోడ్డును విస్తరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని, విశాఖ పోర్ట్ ట్రస్ట్ సి ఎస్ ఆర్ నిధులు 28 కోట్లతో అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. ఉత్తర నియోజకవర్గం పరిధిలో ఇన్ ఆర్బిట్ మాల్ ఏర్పాటు చేయడం వలన 25,000 మందికి ఉపాధి కలుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్లు జియాని శ్రీధర్, కట్టమూరు సతీష్ తో పాటు, పలువురు కార్పొరేటర్లు, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, అదనపు కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్, ప్రధాన ఇంజనీరు రవి కృష్ణంరాజు, జివిఎంసి పర్యవేక్షక ఇంజనీర్లు, కార్యనిర్వాహక ఇంజనీర్లు, జోనల్ కమిషనర్ లు, కార్యదర్శి నల్లనయ్య, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శుక్రవారం కాంగ్రెస్ బహిరంగ సభను జయప్రదం చేయండి

పరిష్కారం కొరకు తమ స్పష్టమైన వైఖరిని ప్రదర్శించి స్టీల్ ప్లాంట్ రక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

సిసి డైరెక్టర్ పి సత్యారెడ్డి మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిరక్షణ ఉద్యమ నేపథ్యంలో తెరకు ఎక్కిన "ఉక్కు సత్యాగ్రహం"ట్రైలర్ ను తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి చేతుల మీదగా జరుగుతుందని ఆయన అన్నారు. ఈ చిత్రం ద్వారా ఉద్యమం మరింత ఉధృతం అవ్వాలని ఆయన ఆకాంక్షించారు.

విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు డి ఆదినారాయణ, నీరుకొండ రామచంద్రరావు, జె అయోధ్యరామ్, గణపతి రెడ్డి మాట్లాడుతూ 1126 రోజులుగా దీని రక్షణకై ఉద్యమం చేస్తున్నామని కానీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దీనిని గుర్తించకుండా అన్యాయం చేస్తోందని వారు తీవ్రంగా విమర్శించారు. ప్రజా ఉద్యమాలకు రాజకీయ ఉద్యమాలు తోడైతేనే ప్రజల విజయం సాధిస్తారన్న నమ్మకంతోనే ఈ బహిరంగ సభను సంయుక్తంగా నిర్వహిస్తున్నామని వారు స్పష్టం చేశారు. కనుక ఈ బహిరంగ సభను జయప్రదం చేయడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దీనిని విజయవంతం చేయాలని వారు అభ్యర్థించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రసాద్ రెడ్డి, ఏసిసి అధికార ప్రతినిధి జెర్రిపోతుల ముత్యాలు, విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు కె ఎస్ ఎన్, దొమ్మేటి అప్పారావు, వరసాల శ్రీనివాస్, డి సురేష్ బాబు, ఏళ్ళ రామ్మోహన్ కుమార్, దాలి నాయుడు, మహాలక్ష్మి నాయుడు, డేవిడ్, కరణం సత్యారావు, దివి రమణారెడ్డి, వి ప్రసాద్, పరంధామయ్య తదితరులతో పాటు కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

విశాఖపట్నం విమానాశ్రయం సలహా మండలి సభ్యునిగా జీలకర్ర నాగేంద్ర

రీజనల్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బా రెడ్డికి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖమంత్రి గుడివాడ అమర్నాథ్, విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎంవీవీ సత్యనారాయణకి, గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డికి, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఆళ్ల శివ గణేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

అప్పన్న దేవస్థానంలో అభివృద్ధి పనులు వేగవంతం చేయండి : శ్రీనుబాబు

పనులతో పాటు అనేక అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని శ్రీనుబాబు కోరారు. ఇందుకు ఈవో శ్రీనివాస్ మూర్తి సానుకూలంగా స్పందించారు. ఇప్పటికే పలు పనులు ప్రారంభోత్సవాలకు సిద్ధం చేశామని. బంగారమ్మ ఆలయం,పుష్కర్ ఘాట్ పనులు కూడా త్వరలో ప్రారంభమవుతాయన్నారు. ధర్మకర్తల మండలి ఆమోదం మేరకు ఇప్పటికే కొన్ని అభివృద్ధి పనులు ప్రారంభించినట్లు ఈవో చెప్పారు. సింహాగిరిపై నారసింహ మహా యజ్ఞం కోసం భారీ ఏర్పాట్లు చేస్తున్నామని ఈఓ వివరించారు.

పంచాంగం

గురువారం 14-03-2024
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం ,శిశిర ఋతువు
ఫాల్గుణమాసం

తిథి	: శు. చవితి ఉ. 06.38
నక్షత్రం	: భరణి రా. 10.10
వర్జ్యం	: ఉ. 08.24 ల 09.55

ఎన్టీఆర్, వైఎస్సార్ ఇద్దరూ మహోన్నత నేతలే : శేషు

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): దివంగత నేతలు మాజీ ముఖ్యమంత్రులు నందమూరి తారకరామారావు, డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డిలిద్దరూ మహోన్నత నేతలేనని వైస్ ఎంపీపీ రాజాన శేషు అన్నారు. బుధవారం నాడు మండలంలో పురుషోత్తపురం గ్రామంలో దాత పట్లాల రామారావు సహకారంతో సుమారు రూ.2.50 లక్షలతో నిర్మించిన దివంగత మహానేతలిద్దరి విగ్రహాలను ఎంపిపి బోదెవు గోవింద్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డపు యర్రయ్యదొరలతో పాటుగా ఆయన ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎన్టిఆర్, వైయస్సార్ లు ముఖ్యమంత్రులుగా అందించిన సేవలు, ప్రజల్లో వారు సంపాదించిన పేరు ప్రఖ్యాతులను కొనియాడారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రాజాన శేషు మాట్లాడుతూ విగ్రహాల దాత పట్లాల రామారావును అభినందించారు. తాను రాజకీయాలలో 25 సంవత్సరాల నుంచి ఉన్నానని ఈ 5 సంవత్సరాలలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అర్హత ప్రతి లబ్దిదారుడకు చేరాయి కనుక రానున్న ఎన్నికల్లో ఓట్లు వేసే ముందు ప్రతి పక్షాల కల్లబొల్లి మాటలకు మోసపోయి సంక్షేమ పాలనను పదులుకోవద్దన్నారు.ఆదే విధంగా ఎన్టీఆర్ విగ్రహం కూడా ఆవిష్కరిస్తున్నందున స్థానిక టిడిపి నేతలకు తానే స్వయంగా ఫోన్ చేసి ఆహ్వానించానని అయినప్పటికీ కొంతమంది తప్ప మిగతా వారు రాకపోవడం ఆనేది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు.గ్రామంలో ఈ 5 ఏళ్లలో ప్రతీ ఇంటి ముందుట సిమెంట్ రోడ్లు వెయించామన్నారు. తనను రాజకీయ నాయకుడిగా నిలబెడుతూ తనను నమ్మి ఓట్లు వేస్తున్న ప్రజానీకానికి ఎప్పుడూ ఋణపడి ఉంటానన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లు,ఇతర నాయకులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మికుల ప్రాణాలంటే లెక్కలేదు : ఎసిఐటియు

రాంబిల్లి, (విశాఖ సమాచారమ్): అమృతాపురం రాంబిల్లి ఎస్సి జెడ్ పరిధిలో గల లాలం కోదూరు శివారు సింబయో జనరిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఫార్మా కంపెనీలో ఏ షిఫ్ట్ లో విధులు నిర్వహిస్తున్న కార్మికులు బాయిలర్ వద్ద పట్ డౌన్ వర్క్ నిర్వహిస్తూ ఉండగా హాట్ వాటర్ లీకై నలుగురు కార్మికులు గాయాల పాలయ్యారని, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి దేముడు నాయుడు,మండల కన్వీనర్ చందక రామకృష్ణ ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాంబిల్లి మండలానికి చెందిన పెదకలవలపల్లి ,మర్రిపాలెం గ్రామానికి చెందిన ఇద్దరు కార్మికులు, పోడవరం గోవాడ గ్రామానికి చెందిన ఒక కార్మికులు, మరొక కార్మికుని అడ్రస్ తెలపలేదు మొత్తం నలుగురు కార్మికులు తీవ్ర గాయాలు పాలయ్యారని, వైద్యం నిమిత్తం విశాఖపట్నం కేర్ ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నామని కంపెనీ ప్రతినిధులు తెలిపారని అన్నారు. ఎస్ ఈ జెడ్ పరిధిలో నిత్యం ఇటువంటి ప్రమాదాలు జరుగుతూ ఉన్న లేబర్ అధికారులు ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణ లేకపోవడం విచారకరమని, కార్మికుల ప్రాణాలు అంటే లెక్క లేదని, కంపెనీ యాజమాన్యాలు వారి లాభమే పరమావధిగా దోచుకొని కార్మికులకు రక్షణ లేకుండా చేస్తున్నారని సిఐటియు నాయకులు మండిపడ్డారు. జరిగిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి, ప్రమాదానికి గురైన నలుగురు కార్మికులకు మెరుగైన వైద్యం అందించి, ఇటువంటి ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకునే దానికి జిల్లా అధికారి యంత్రాంగం తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.

కార్డోరియం ప్లస్

కావల్సిన వారు సంప్రదించండి:
9393949347

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను తొలగింగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా బయిటపడగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీపీఎంపీ, బీపీఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్‌నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్కులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి. స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.
మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.
అందరూ ఆరోగ్యంగా ఉండండి.

జనహిత ట్రస్ట్(రి)
9-3-16, పిఠాపురం కోలని,
విశాఖపట్నం- 530003
ఫోన్: 8247526179

Compli

విశాఖ సమాచారమ్

గురువారం 14-03-2024

పదవుల కోసం పట్టు ఎందుకు ?

ప్రజా ప్రాతినిధ్యంలో పదవులకు చాలా విలువ ఉంది. ప్రజల ప్రతినిధిగా ఎన్నుకోబడిన వ్యక్తులు అధికార యంత్రాంగంపై పూర్తిస్థాయిలో పట్టుకలిగి ఉంటారు. అవినీతిపరులైన అధికారులు, భయస్థులు వీరి ఆదేశాలకు అనుగుణంగా నడుచుకుంటారు. తద్వారా వీరు ప్రజలకు ధర్మబద్ధంగా చేయవలసిన సేవల కంటే తమకు ఆసక్తిగల వ్యవహారాలనే నిర్వహిస్తూ ఉంటారు.

ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధి అనగా కేవలం ప్రజలకు సేవకుడు మాత్రమే. ఇతడికి ప్రజలపై ఎటువంటి అధికారము ఉండదు. రాజ్యాంగం పౌరులకు ఇచ్చిన స్వేచ్ఛ, గౌరవాల ప్రకారం ప్రజాప్రతినిధి ఏ ఒక్క సామాన్య పౌరుడిని కూడా నిందించడం గాని, దూషించడం గాని, దౌర్జన్యం చేయడం గాని, ఎటువంటి దాష్టీకం చేయడం గాని చేయరాదు. ప్రజలను ఏకవచనంతో సంబోధించి వారి గౌరవాన్ని తగ్గించరాదు. వారితో వినయ విధేయతలు ప్రదర్శిస్తూ ప్రవర్తించాలి. ప్రభుత్వ అధికారులకు కూడా ఇదే నిబంధన వర్తిస్తుంది.

ప్రజాస్వామ్యంలో ప్రజలను ప్రజలే పరిపాలించుకోవడం అంటే ఓటు వేసిన ప్రతీ వ్యక్తి, భారత పౌరసత్వం కలిగిన ప్రతీ వ్యక్తి దేశానికి అధివతులుగానే గౌరవించబడాలి. ప్రభుత్వం నుండి ఏ రూపేణానైనా వేతనాలు, భృతి పొందుతున్నవారు ప్రజలకు లోబడి సేవలు అందించాలి. 77 ఏళ్ల ప్రజాస్వామ్య పాలనలో ఈ విషయాలను ప్రజలకు తెలియనివ్వకుండా పరిపాలన కొనసాగుతోంది. ఎందరో న్యాయ కోవిదులు, నిస్వార్థ చరితులైన ప్రజాప్రతినిధులు ప్రజలకు గల హక్కులను తెలియజేసేందుకు చేసిన ప్రయత్నాలు పెద్దగా ఫలితాలు సాధించలేదు. ప్రజలకు జరుగుతున్న కష్టనష్టాల గురించి చెప్పుకునేందుకు మానవ హక్కుల కమిషన్ ఏర్పాటు చేయవలసి వచ్చిందంటే సామాన్య ప్రజలపై ప్రజాప్రతినిధుల, ప్రభుత్వ అధికారుల దౌర్జన్యం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. దేశంలో ఆది నుండి విద్యాభ్యాసానికి ప్రాధాన్యత ఇవ్వకపోవడం, ప్రజలను విద్యావంతులుగా ఎదగనివ్వకపోవడం ప్రజాస్వామ్యాన్ని అణిచివేయడం కిందే వస్తుంది. అలాగే చట్టాన్ని, అందులోని వివరాలను పుస్తకాలకే పరిమితం చేసి, వాటిని కూడా ఆంగ్లంలోనే ముద్రించి కేవలం న్యాయస్థానాలకు, న్యాయవాదులకు, న్యాయ సంబంధిత పుస్తక విక్రేతలకు మాత్రమే అందుబాటులో ఉంచడం కూడా ప్రజాస్వామ్యానికి అన్యాయం చేయడమే. న్యాయ శాస్త్రాన్ని గ్రామ గ్రామాన ప్రజలు అర్థం చేసుకునేలా స్థానిక భాషలలోకి తర్జుమా చేసి ఆయా గ్రంథాలయాలలో ఉచితంగా చదువుకునేందుకు లభింపచేయాలి. హైస్కూల్ విద్య నుండి సామాజిక శాస్త్రం ద్వారా విద్యార్థులకు చట్టపరిజ్ఞానాన్ని కలిగించే పాఠాలు ఏర్పాటు చేయాలి. అప్పుడు ప్రజలకు చట్టం అంటే ఏమిటి ? అనేది స్పష్టంగా తెలిసివస్తుంది. తమకు గల హక్కులు, అవకాశాలు, తమకు జరుగుతున్న అన్యాయాలను తెలుసుకొని వాటి నుండి రక్షణ పొందడం, అన్యాయాలను చట్టపరంగా తిప్పికొట్టడం సాధ్యమవుతుంది.

ప్రజాప్రతినిధులు ఆయా పదవులలోకి వచ్చేందుకు అనేకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. వివిధ రాజకీయ పార్టీలు అర్హులైన, బలమైన, ధనికులైన వ్యక్తులను తమ అభ్యర్థులుగా బరిలో నిలిపేందుకు విశేషంగా కసరత్తు చేస్తూ ఉంటాయి. ప్రజలు తమ అభ్యర్థిని గురించి పూర్తిగా అవగాహన చేసుకునే విధంగా ప్రచారాలు జరగడం లేదు. అభ్యర్థుల గుణగణాలు, స్వార్థ లేదా నిస్వార్థ చరిత్ర, సామర్థ్యాలు, నేరచరిత్ర, వగైరాల గురించి తెలుసుకోలేకపోతున్నారు. నేటికీ ఓటర్లను ఆయా కులసంఘాల పెద్దలు, గ్రామపెద్దలు, కోలనీ పెద్దలు రకరకాలుగా నిర్దేశించడం గాని, భయభ్రాంతులను చేయడం గాని, ప్రలోభపెట్టడం గాని చేస్తున్నారు. ఇవన్నీ ఎన్నికలను ప్రభావితం చేయడమేనని, చట్టవ్యతిరేకమని ఎన్నికల కమిషన్ పదేపదే తెలియజేస్తోంది. ఎవరు ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు ? ప్రజలు పొందుతున్న సౌకర్యాలు ఎవరు సృష్టిస్తున్నారు ? ఎవరు చేస్తున్న పథకాలు ప్రజలకు శాశ్వతమైన ఉపశమనాన్ని కల్గిస్తున్నాయి ? వంటి వివరాలను వాస్తవంగా తెలుసుకునేందుకు ఓటర్లు సహజంగానే ఆరాటపడతారు. కానీ వివిధ రకాల ప్రకటనలు, సోషల్ మీడియా సందేశాలు, కరపత్రాలు.. ఇప్పుడు తాజాగా కొందరు స్వచ్ఛంద సేవకులు ప్రజలను మభ్యపెట్టేలా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ ప్రచారాలు అనుకూలంగాను, వ్యతిరేకంగాను, వ్యక్తిగతంగాను వెగ్రితలకు వేసి అమాయకుల ప్రాణాలకు చేటుతెచ్చే పరిస్థితులు కూడా నెలకొంటున్నాయి. పూర్తిగా గాడితప్పిన ప్రజాస్వామ్యాన్ని ప్రక్షాళనం చేసి భారత రాజ్యాంగానికి వాస్తవ రూపాన్ని సాకారం చేయాలి.

కాపుల సంక్షేమానికి వైసీపీ ప్రభుత్వం ఏం చేసిందో చెప్పాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కాపులకు ఐదు శాతం రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే చెందుతుందని, ఆ రిజర్వేషన్లను సైతం వైసిపి ప్రభుత్వం అమలు చేయలేకపోయిందని మాజీ మంత్రి అనకాపల్లి టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ అన్నారు. స్థానిక కొణతాల సుబ్రహ్మణ్యం ఏసీ కళ్యాణ మండపంలో అనకాపల్లి పట్టణ జనసేన టిడిపి బిజెపి ఆత్మీయ సమ్మేళనం జరిగింది. జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు పొన్నగంటి అప్పారావు అధ్యక్షతన బుధవారం జరిగిన ఈ సమావేశానికి రామకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కాపుల కోసం చేసింది ఏమిటో చెప్పాలని నిలదీశారు. కాపు సంక్షేమ భవన్ కోసం సబ్బవరం లో స్థలం కేటాయిస్తే భవన నిర్మాణం చేపట్ట లేకపోయిందన్నారు. కొత్తూరు నర్సింగరావుపేటలో వైసీపీ కార్యాలయానికి మాత్రం కాపులు అడిగిన స్థలాన్ని కేటాయించి అతి తక్కువ అద్దెతో పక్కా భవనాలు ఏర్పాటు చేయడం దురదృష్టకరమన్నారు. కాపు సంక్షేమానికి చంద్రబాబు తీసుకున్న నిర్ణయాలే తప్ప వైసిపి ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టలేదు అన్నారు. రాష్ట్రంలో వైసిపి దుష్ట పరిపాలనకు చరమగీతం పాడాలని జనసేన టిడిపి బిజెపి కూటమికి నాంది పలికింది పవన్ కళ్యాణ్ అ%కి%టు కొనియాడారు.. రాష్ట్రంలో పూర్వ వైభవానికి ఈ పొత్తు ఎంతగానో దోహదపడుతుందన్నారు. సీట్లను కూడా త్యాగం చేసి పవన్ కళ్యాణ్ పొత్తుకు నాంది పలికింది రాష్ట్ర శ్రేయస్సు కోసమేనని అన్నారు .స్వార్థ ప్రయోజనాల కోసం పవన్ కళ్యాణ్ పాకులాడలేదన్నారు పోలవరం , స్పజల స్రవంతి వంటివి రావాలంటే ఉమ్మడి ప్రభుత్వానికి రావాల్సి ఉందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి మద్యం వ్యాపారం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. నియంతృత్వ ప్రభుత్వ కక్ష సాధింపులు పోవాలంటే టిడిపి జనసేన బిజెపి ప్రభుత్వం రావాలన్నారు ..తెలుగుదేశం బిజెపి కార్యకర్తలకు నాయకులకు తాను గెలిస్తే ఎటువంటి ఇబ్బంది ఉండదన్నారు .అందరి సమన్వయంతో కమిటీలు వేసి అవే కమిటీలతో ముందు ముందు అన్ని నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు.. జిల్లా స్థాయి నుండి బూత్ స్థాయి వరకు మూడు పార్టీలతో కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జగన్ ప్రభుత్వానికి 100 తప్పులు పూర్తయ్యాయని అన్నారు.. ఇక గద్దె దిగాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.. చంద్రబాబు ముఖ్యమంత్రిగా నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా చేయటమే మన ముందున్న లక్ష్యం అన్నారు ..అలాగే పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ కోపతాపాలకు తావు లేకుండా ప్రతి కార్యకర్త రామకృష్ణ విజయానికి పనిచేయాలన్నారు.. బీసీ డిక్లరేషన్ ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు .మిగిలిపోయిన అన్ని పెండింగ్ పనులను పూర్తి చేయడం జరుగుతుందన్నారు .కార్యకర్తల కు భరోసాగా ఉంటానని హామీ ఇచ్చారు. అమెరికా పొరుపత్యం ఉన్న వ్యక్తిని ఇక్కడ వైసీపీ అభ్యర్థిగా నిలబెట్టడం అన్యాయం అన్నారు గెలిచిన తర్వాత తిరిగి అమెరికా పోవడం భాయం అన్నారు. సైకో ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. .అలాగే జిల్లా అధ్యక్షుడు బుద్ధ నాగ జగదీష్ మాట్లాడుతూ కార్యకర్తలను వేధిస్తే సహించేది లేదన్నారు.. పోలీస్ స్టేషన్ ముందు ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.. 50 వేల మెజారిటీతో కొణతాలను గెలిపించాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.. మాడశెట్టి నీలబాబు .మాలం గోపి ,శ్రీరామదాసు గోవిందా.బీజేపీ పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జ్ వర్మ , కొణతాల రాజా జోగినాయుడు పోలారపు శ్రీనాథ్ ప్రసంగించారు ఈ కార్యక్రమంలో గ్లాస్ గుర్తును అందరికీ కనిపించేలా నేతలు వాటిని ప్రదర్శించారు .ప్రజల్లోకి గాజు గ్లాస్ గుర్తు తీసుకువెళ్లాలన్నారు ఈ కార్యక్రమంలో కొణతాల రత్నకుమారి ,మళ్ళ శ్రీను బొడ్డేడ నాగేశ్వరరావు పెద్ద ఎత్తున కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

పి.ఎం.సూరజ్ క్రింద 9.67 కోట్ల రూపాయల పంపిణీ

విజయనగరం: జిల్లాలో పి.ఎం. సూరజ్ పథకం క్రింద ఎస్.సి., ఒబిసి, సఫారీ కర్మచారీ కార్మికులకు సంబంధించి 93 మంది లబ్దిదారులకు 9.67 కోట్ల రూపాయలను సహాయ కలెక్టర్ వెంకట త్రివినాగ్ చేతుల మీదుగా అందజేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పి ఎం సూరజ్ క్రింద లక్ష రుణాల పంపిణీ కార్యక్రమం ప్రారంభం చేసారు. ఈ ప్రత్యక్ష ప్రసారాన్ని దేశం లో 522 జిల్లాల నుండి వీక్షించగా విజయనగరం నుండి కలెక్టరేట్ ఆడిటోరియం లో సహాయ కలెక్టర్ త్రివినాగ్ తో పాటు ఎస్.సి. కార్పొరేషన్ ఈ.డి సుధా రాణి, బి.సి. కార్పొరేషన్ ఈ.డి. పెంటోజి రావు, సోషల్ వెల్ఫేర్ డి డి రామానందం, ఎల్.డి.ఎం శ్రీనివాస రావు, విజయనగరం, నెల్లిమర్ల మున్సిపల్ కమీషనర్లు మల్లయ్య నాయుడు , బాలాజి ప్రసాద్, లబ్దిదారులు పాల్గొనారు. అనంతరం లబ్దిదారులకు కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత శాఖ ద్వారా పలు పథకాల క్రింద రుణాలను అందజేశారు. ఆయుష్మాన్ హెల్త్ కార్డు లను పారిశుధ్య కార్మికులకు అందజేశారు. సెప్టిక్ ట్యాంక్ కార్మికులకు పిపిఈ కిట్లను అందజేశారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి : చైర్ పర్శన్

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): మున్సిపల్ కార్యాలయంలో బుధవారం అత్యవసర కౌన్సిల్ సమావేశాన్ని మున్సిపల్ చైర్ పర్శన్ పిల్లా రమా కుమారి అధ్యక్షతన నిర్వహించారు. పట్టణ మున్సిపాలిటీలో గల పలు వార్డులలో అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్శన్ పిల్లా రమాకుమారి మాట్లాడుతూ పలు వార్డులలో తాను పర్యటించినప్పుడు పారిశుధ్య సమస్యను ప్రధానంగా గుర్తించడం జరిగిందని, సంభందిత అధికారుల నిర్లక్ష్యానికి పట్టణంలో అదే ప్రత్యక్ష ఉదాహరణగా కనబడుతుందన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ అరేపు గుప్తా మాట్లాడుతూ వార్డులలో డ్రైనేజీలు చాలా దారుణమైన పరిస్థితులో ఉన్నాయని వాటి సమస్యను పరిష్కరించాలని చైర్ పర్శన్ ని కోరగా ఆమె ఆ సమస్యపై స్పందిస్తూ నిర్మాణాలు చేపట్టే గృహ యజమాను లంతా సుమారు బడా బాబులే ఉన్నారని,వారే తమ ఇళ్ల ముందు ఉండే కాలువల విషయంలో వారితో పాటుగా టౌన్ ప్లానింగ్ అధికారులు కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సమాధానమిచ్చారు.

అదే విధంగా తెరువుపల్లి, పెదపల్లి, కొత్తపాలెం గ్రామాల కౌన్సిలర్లు మాట్లాడుతూ ఆయా వార్డులలో జగనన్న కాలనీలలో నెలకొన్న విద్యుత్ సమస్యను పరిష్కరించాలని కోరారు.ఇటీవలే అశీలు వసూలుకు బహిరంగ వేలం పాటను నిర్వహించేకారు కనుక వాటి గెజట్ వివరాలను సంతలలో ప్రదర్శించాలని కౌన్సిలర్ మరిశీశ్వరావు కోరారు.ఈ సమావేశంలో మున్సిపల పాలక వర్గ సభ్యులు,కమీషనర్ కె.ఎస్. కొండలరావు, డి ఈ ఈ వీరయ్య, మ్యూనేజర్ ప్రభాకర్ రావు, ఆర్వో నీలిమ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

జెఎన్‌టీయుజివిలో ఓట్ల లెక్కింపు కేంద్రాలు

విజయనగరం: జెఎన్‌టియు గురజాడ విశ్వ విద్యాలయంలో ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు జిల్లా యంత్రాంగం ప్రతిపాదించింది. ఈ మేరకు విశ్వవిద్యాలయ భవనాలను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి బుధవారం పరిశీలించారు. ఆకడమిక్ బ్లాక్ 1, 2, గోస్లనీ బ్లాక్, ఇటీవలే కొత్తగా ప్రారంభించిన గర్ల్స్ హాస్టల్ భవనాలను, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. స్ట్రాంగ్ రూములు, ఓట్ల లెక్కింపు కేంద్రాలు, రిసెప్షన్ సెంటర్ల ఏర్పాటుకు అనువైన గదులను, ప్రాంతాన్ని గుర్తించారు. రిసెప్షన్ కౌంటర్లు, పార్కింగ్ ఏర్పాట్లుపైనా జెఎన్‌టియుజివి ప్రిన్సిపాల్ శ్రీకుమార్, ఇతర అధికారులతో చర్చించారు. అందుబాటులో ఉన్న వసతులను బట్టి రెండు లేదా మూడు నియోజకవర్గాల ఓట్ల లెక్కింపును ఇక్కడ చేపట్టాలని భావిస్తున్నారు. ఈ పర్యటనలో కలెక్టర్‌తోపాటు జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, ఆర్‌డిఓ ఎంవి సూర్యకళ, తాశిల్దార్ ఎవి రత్నం, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా పశుగణాభివృద్ధి చైర్మన్ భీమునిపట్నం జడ్పిటిసి గాడు వెంకటప్పడు

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి మండలం మద్దిలపేట గ్రామంలో కీర్తిశేషులు కనకల వెంకటేష్ జ్ఞాపకార్థం ఫ్రెండ్స్ అర్జ అధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని బుధవారం జిల్లా పశుగణాభివృద్ధి చైర్మన్ జడ్పిటిసి గాడు వెంకటప్పెరు ప్రారంభించారు ఈ సందర్భంగా ముందుగా కీర్తిశేషులు కనకల వెంకటేశుకు శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను ఓదార్చారు ఈ కార్యక్రమంలో సింగన్న బంధ గ్రామ సర్పంచ్ గాడు వెంకటనారాయణ,, స్థానిక నాయకులు గాడు తాతి నాయుడు , కనకల వెంకటరమణ ,పొట్నూరు రాము ,తమ్మిన రాము కనకల గోవింద్ ,సురాల సత్యనారాయణ స్థానిక ఏరియా కేబుల్ ఆపరేటర్ వెంకట్రావు ,తదితరులు పాల్గొన్నారు.

కస్తూరీబా గాంధీ బాలిక విద్యాలయంలో అడ్మిషన్స్ ప్రారంభం

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమునిపట్నం మండలం కస్తూరీబా గాంధీ బాలిక విద్యాలయంలో 2024-25 విద్యా సంవత్సరంలో ఆరవ తరగతి మరియు ఇంటర్ మొదటి సంవత్సరము బైపిసి గ్రూప్ లో ప్రవేశించుటకు అడ్మిషన్స్ ప్రారంభమైనవి. కావున ఈ నెల 12 నుంచి ఏప్రిల్ 11వ తేది లోపు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవలసినదిగా విద్యాలయం ప్రిన్సిపాల్ శ్రీమతి గంగా కుమారి గారు తెలియజేశారు. ఈ విద్యాలయంలో చేరేందుకు అనాథలు, బడిబయట చిన్నారులు, మధ్యలో బడి మానివేసిన బాలికలు ఎస్సి, ఎస్టీ, బీసి, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న బాలికలు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు కావున అర్హత ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

ఆన్‌లైన్‌లో కార్డియాలజీ టెక్నీషియన్ సెలక్షన్ జాబితా

విజయనగరం: ప్రభుత్వ వైద్య కళాశాల, విజయనగరంలో కార్డియాలజీ టెక్నీషియన్‌గా నియామకం కోసం రెండవ సెలక్షన్ జాబితాను ఆన్‌లైన్ లో పొందుపరచడం జరిగింది కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.పద్మలీల తెలిపారు. విజయనగరం జిల్లా వెబ్‌సైట్‌లు http://vizianagaram.ap.gov.in, http://vizianagaram.nic.in లలో గాని లేదా ప్రభుత్వ వైద్య కళాశాల వెబ్‌సైట్ gmcvizianagaram.ap.gov.in లోగాని ఫలితాలను తెలుసుకోవచ్చన్నారు. ఈ జాబితాలో ఎంపికైన అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన, కౌన్సిలింగ్ మార్చి 15వ తేదీ ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయంలో జరుగుతుందని ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆ సమయానికి ఎంపికైన అభ్యర్థులు ధ్రువపత్రాలతో హాజరు కావలసి వుంటుందని తెలిపారు.

మంత్రి గుడివాడకు ఎయిర్ పోర్ట్ లో ఘన స్వాగతం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మంత్రి గుడివాడ అమర్నాథ్ ని గాజువాక సమన్వయకర్తగా నియామకమై మొదటిసారిగా తన నివాసానికి విచ్చేస్తున్న సందర్భంగా విశాఖపట్నం ఎయిర్పోర్ట్ కు వెళ్లి స్వాగతం పలికిన అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ , వైకాపా నాయకులు దంతులూరి దిలీప్ కుమార్, మందపాటి జానకిరామరాజు, జాజుల రమేష్, కొణతాల మురళీకృష్ణ, అల్ల నాగేశ్వరరావు, వేగి శ్రీనివాస అనకాపల్లి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రూప్-1 పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్

విజయనగరం: నగరంలో మార్చి 17వ తేదీన జరగనున్న గ్రూప్-1 రాతపరీక్ష నిర్వహణకు సంబంధించి ఆయా కేంద్రాల్లో చేసిన ఏర్పాట్లను ట్రైని అసిస్టెంట్ కలెక్టర్ బి.నవీన్ వెంకట్ త్రివినాగ్ బుధవారం పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఎస.నాగలక్ష్మి ఆదేశాల మేరకు ఆయా కేంద్రాలకు వెళ్లి పరీక్ష కేంద్రాల వద్ద వున్న వసతులపై ఆరా తీశారు. నగరంలోని ఆర్.కె.జూనియర్ కళాశాల, గాయత్రీ డిగ్రీ కళాశాల, శ్రీనివాస జూనియర్ కళాశాల, శ్రీచైతన్య డిగ్రీ, పి.జి.కళాశాల తదితర 14 కేంద్రాలను ఆయన పరిశీలించారు.

ఏ పండు తింటే ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు పొందుతారు?

బొప్పాయి, పుచ్చకాయలలో బీటా క్రిప్టాక్సాంథిన్ గుణాలు ఎక్కువగా వుంటాయి. ఇవి లంగ్ క్యాన్సర్ దరిచేరకుండా కాపాడతాయి. బొప్పాయిలోని పపెయిన్ ఎంజైమ్ జీర్ణక్రియ సహకరిస్తుంది. అజీర్తితో బాధపడేవారికి బొప్పాయి దివ్యౌషధం. ఇందులో విటమిన్ సి, విటమిన్ ఏ ఉంటాయి. దానిమ్మ మెదడులో వాపును తగ్గించడంతో పాటు ఆల్జీమర్స్ ను నియంత్రిస్తుంది. విటమిన్ సి, కె కాకుండా రకరకాల పోషకాలతో నిండిన దానిమ్మ శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. గుండె ఆరోగ్యం పదిలంగా ఉండాలంటే.. ద్రాక్ష పండ్లను తీసుకోవాలి. ద్రాక్ష, లిచీ పండ్లలో గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరిచే పాలిఫినాల్స్ అధికంగా ఉంటాయి. క్యాన్సర్ వంటి వ్యాధులను అరికట్టడంలో పాలిఫినాల్స్ ఉపయోగపడతాయి. బ్రెస్ట్ క్యాన్సర్‌కు చెక్ పెట్టాలంటే లిచీ పండ్లు తింటూ ఉండాలి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్ యాక్టివిటీ ఎక్కువగా ఉంటుంది. తక్కువ ధరకే దొరికే ఒక కప్పు జామపండు ముక్కల్లో లభించే విటమిన్ సి రోజువారీ అవసరాని కంటే ఐదు రెట్లు ఎక్కువ వుంటుంది. వీటిని తరచుగా తీసుకుంటూ ఉండాలి. ఇందులో విటమిన్ ఎ, విటమిన్ బి, క్యాల్షియం, ఫాస్పరస్, పొటాషియం, ఐరన్, పోలికయానేడ్ వంటివి మెండుగా ఉన్నాయి. జీర్ణశక్తిని పెంపొందించే ఫైబర్ ఇందులో పుష్కలంగా ఉంటుంది. విటమిన్ సి అధికంగా ఉండే పండ్లు ఆనే మహిళల్లో చర్మంపై ముడతలు వచ్చే అవకాశాలు మిగతా వారి కంటే తక్కువగా ఉంటాయి. బ్యాక్టీరియాను ఎదుర్కొనే శక్తి కూడా కమలా పండ్ల నుంచి లభిస్తుంది. ఏడాది పొడవునా దొరికే అరటి పండు తీసుకుంటే శరీరానికి కావాల్సిన శక్తి, సహజ చక్కెరలు తక్షణం శరీరానికి అందుతాయి. అరటిపండులో పీచు పదార్థాల మోతాదు కూడా ఎక్కువగా వుంటుంది. రక్తపోటును తగ్గించే పొటాషియం అత్తి, అరటిపండ్లలో లభిస్తుంది. కొలెస్ట్రాలను తగ్గించగల పీచుపదార్థం యాపిల్స్‌లో ఎక్కువగా లభిస్తాయి. రోజుకు అవసరమైన పీచులో సలభై శాతం ఈ పండ్ల నుంచి లభిస్తుంది. పీచుపదార్థాలు ఎక్కువగా ఆనేవారిలో కొలెస్ట్రాల్ స్థాయి తక్కువగా ఉంటుంది. సంపూర్ణ ఆరోగ్యం కోసం.. ప్రకృతి సిద్ధంగా లభించే ఆహారపదార్థాలు ఎంచుకుంటే మంచిది. అలా ప్రకృతి ప్రసాదితమైనవి నేరేడు. నోట్లో వేసుకోగానే ఇట్టే కరిగిపోయే ఈ పండు పోషకాల గని. అనారోగ్యాల నివారణి. విటమిన్లు, క్రోమియం నేరేడులో పుష్కలంగా ఉంటాయి.

వాతావరణంలో మార్పులతో చర్మం పాడిబారుతుంది?

వాతావరణంలో తేమ శాతం ఎక్కువగా ఉంటే ముఖంపై జిడ్డు పేరుకుపోతుంది. ఉదయం, సాయంత్రం నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకుంటే దీని నుంచి ఉపశమనం లభిస్తుంది. దీని వల్ల జిడ్డుతో పాటు ముఖంపై పేరుకుపోయిన దుమ్ము, ధూళి కణాలు తొలగిపోతాయి. సీజన్ మారితే వాతావరణంలో మార్పులు చోటు చేసుకుంటాయి. దగ్గు, జలుబు వంటి సీజనల్ వ్యాధు చుట్టుముట్టటంతో పాటు చర్మం పొడి బారడం, జుట్టు ఊడిపోవడం వంటి సమస్యలు వస్తాయి. దీంతో స్కిన్ పాడవుతుంది. జిడ్డు చర్మం కలిగినవారికి స్కిన్ మరింత అయిలీగా మారుతుంది. ఫలితంగా ముఖంపై మొటిమలు, మచ్చలు వంటివి వస్తాయి. చర్మం దురద పెట్టడం, పగలడం, ఇతర ఇన్‌ఫెక్షన్లు వంటి సమస్యలు కూడా వస్తుంటాయి. ఈ పరిస్థితి నుండి చర్మం, ముఖాలను రక్షించుకోవాలంటే కొన్ని చిట్కాలు తప్పక పాటించాలి.

వాతావరణంలో తేమ శాతం ఎక్కువగా ఉంటే ముఖంపై జిడ్డు పేరుకుపోతుంది. ఉదయం, సాయంత్రం నీటితో ముఖాన్నిశుభ్రం చేసుకుంటే దీని నుంచి ఉపశమనం లభిస్తుంది. దీని వల్ల జిడ్డుతో పాటు ముఖంపై పేరుకుపోయిన దుమ్ము, ధూళి కణాలు తొలగిపోతాయి. గాఢత ఉన్న ఫేస్ క్రీములు వాడకపోవడం మంచిది. దీనికి బదులుగా ఫ్రెష్ టోనింగ్ రోజ్ వాటర్ వాడవచ్చు. వర్షాకాలంలో వచ్చే చర్మ సంబంధ సమస్యలకు రోజ్ వాటర్ చెక్ పెడుతుందని పలు అధ్యయనాల్లో కూడా తేలింది. చర్మాన్ని రోజంతా మాయిశ్చరైజింగ్‌గా ఉంచడం చాలా అవసరం. చర్మం సహజసిద్ధంగా మాయిశ్చరైజ్ కావాలంటే శరీరంలో తేమ శాతం అధికంగా ఉండాలి. మంచి నీటిని ఎక్కువగా తాగితే చర్మం మాయిశ్చరైజ్ గా తయారై ప్రకాశవంతంగా ఉంటుంది. శనగ పిండి కూడా జిడ్డును తొలగించడంలో సాయం చేస్తుంది. శనగ పిండితో ప్రతిరోజూ స్నానం చేసినా చర్మం తాజాగా ఉంటుంది. దీంతో పాటు మీ చర్మతత్వానికి తగినట్లుగా మాయిశ్చరైజర్‌ను ఎంపిక చేసుకోండి. దీనిని రెగ్యులర్‌గా అప్లై చేస్తే చర్మం పాడిబారకుండా లభిస్తుంది. ప్రతిరోజు కనీసం రెండు సార్లు అయినా ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. సాధారణ సబ్బుతో కాకుండా ఫేషియల్‌తో శుభ్రం చేసుకోవటం మంచిది. ఉదయం లేచగానే, రాత్రి పడుకోబోయే ముందు ఫేషియల్ చేసుకుంటే ముఖం ప్రకాశవంతంగా మారుతుంది. చర్మాన్ని రక్షించేందుకు ఫేస్ ప్యాక్స్ బాగా ఉపయోగపడతాయి. అరటి పండ్లు, బొప్పాయి, పుచ్చకాయ వంట వాటిని మొత్తగా చేసి ముఖానికి అప్లై చేస్తే మంచి ఫలితం ఉంటుంది. తేనె, పసుపు, శనగపిండి కలిపిన ఫేస్ ప్యాక్ కూడా ముఖం తాజాగా ఉండేలా చేస్తుంది. వీటితో పాటుగా చర్మం ఆరోగ్యంగా ఉండటానికి ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది. సాధ్యమైనంత వరకు జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండండి. తాజా పండ్లు, ఆకుకూరలు, కూరగాయలను ఆహారంలో చేర్చుకోవటం మంచిది. గ్రీన్ టీ, లెమన్ టీ వంటివి చర్మంలో ఉండే మృత కణాలను తొలగించడంలో సహాయపడతాయి.

గసగసాలతో ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే తప్పక వాడతారు

తెల్లగా, చిన్నగా ఉండే గసగసాల్ని ఈ రోజుల్లో మనం వంటల్లో వాడుతున్నాంగానీ పూర్వం వాటిని మందుల తయారీలో వాడేవాళ్లు. మిగతా సుగంధ ద్రవ్యాలలాగే గసగసాలు కూడా చాలా ముఖ్యమైనవి. వాటితో కలిగే ప్రయోజనాలు తెలియక చాలా మంది మిగతా మసాలా ఐటెమ్స్ కొనుక్కుంటారు కానీ, గసగసాల్ని కొనేందుకు అంతగా ఇష్టపడరు. ఇప్పుడవి కొనకపోతే, కూర టేస్ట్ మారిపోతుందా అని అనుకుంటారు. ఐతే గసగసాలు కూరలకు ఎంతో టేస్ట్ ఇస్తాయి. కుర్మా లాంటి వాటిలో గసగసాల్ని వేయడం ద్వారా ప్రత్యేక రుచి, కమ్మదనం వస్తుంది. ఈ రోజుల్లో ప్రతీదీ పొడుల రూపంలో వచ్చేస్తున్నా, చిన్నగా ఉండే గసగసాలు మాత్రం పొడిలా కాకుండా అవి ఎలా ఉన్నాయో, అలాగే ప్యాకింగ్‌లో దొరుకుతున్నాయి. మరి గసగసాలతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు తెలుసుకుందాం.

గసగసాలతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు : కిడ్నీల్లో రాళ్లు ఏర్పడకుండా చేసే శక్తి గసగసాలకు ఉంది. వీటిలో ఉండే ఆక్సలేట్లు కాల్షియంను గ్రహించి, రాళ్లు ఏర్పడకుండా చేస్తాయి. మలబద్ధకాన్ని తగ్గిస్తాయి. గసగసాల్లో ఫైబర్ (పీచు పదార్థం) ఎక్కువ. ఇది పేగులు బాగా కదిలేలా చేస్తుంది. తద్వారా మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. నిద్రకు మేలు. కొంతమందికి సరిగా నిద్ర పట్టదు. అలాంటి వారు గసగసాలు తీసుకోవాలి. రోజు పడుకునే ముందు వేడి పాలలో గసగసాల పేస్టను కొద్దిగా కలిపి తాగితే చాలు... చక్కటి నిద్ర వచ్చేస్తుంది. శ్వాస సమస్యలకు చెక్. గసగసాలు ఎక్సిక్టోరెంట్, సెమల్యేంట్ (నయం చేసే గుణాలు) గుణాలు కలిగి ఉన్నాయి. అందువల్ల ఇవి శ్వాస సంబంధిత సమస్యల్ని తగ్గిస్తాయి. దగ్గు, ఆస్తమా వంటివి తగ్గుతాయి. గుండె సమస్య ఉన్నవారు గసగసాలు లైటగా ఫ్రై చేసి, షుగర్ కలిపి మార్నింగ్, ఈవెనింగ్ హాఫ్ స్పూన్ (అర చెంచాడు) తీసుకొంటే గుండె హాయిగా ఉంటుంది. గసగసాలు చలవ చేస్తాయి. శరీరంలో వేడి ఎక్కువగా ఉంటే గసగసాలు వాడొచ్చు. కడుపులో మంట, ఎసిడిటీ వున్న వారు గసగసాల్ని వాడితే పేగులలో అల్సర్లు, పుండ్ల వంటివి తగ్గుతాయి. గసగసాలతో ఈ ప్రయోజనాలు ఉన్నాయి కదా అని వీటిని మరీ ఎక్కువగా వాడటం మాత్రం మంచిది కాదు. గసగసాలు ఎక్కువగా తింటే, మగవాళ్లలో స్పెర్మ్ కౌంట్ తగ్గిపోతుంది. లైంగిక సామర్థ్యం దెబ్బతింటుంది.

టమాటో ఐస్ క్రీమ్ ! ఎలా చేయాలో మీకు తెలుసా?

స్ట్రీట్ ఫుడ్ వెరైటీలు ప్రజలకు ఎంతగానో నచ్చుతాయి. తోపుడు బండ్లు, వీధి వ్యాపారుల వద్ద లభించే ఒక్క బజ్జీ ని ఒక్కొక్కరు ఒక్కో రీతిలో తయారు చేస్తారు. అందుకే వాటి టేస్ట్ ఎక్కడి కక్కడ భిన్నంగా ఉంటాయి. అంతేకాదు.. కొత్త కొత్త వెరైటీ పుట్టు కనిపెట్టి కష్టమర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తుంటారు. అలాంటిదే ఈ వీడియో కూడా. ఇక్కడ ఓ వీధి వ్యాపారి ఎప్పుడూ చూడని వెరైటీ వంటకం తయారు చేస్తున్నాడు. వినడానికి విచిత్రంగా ఉన్నా, ఈ టమాటా ఐస్‌క్రీం చూసేందుకు మాత్రం అచ్చం అందరికీ ఇష్టమైన ఐస్ క్రీంలాగానే ఉంది. వీడియో చూసిన నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు. టమాటాతో ఐస్ క్రీమా అని అవాక్కవుతున్నారు. ?

టమాటా ఐస్ క్రీం తయారీ ఎలాగంటే : ముందుగా తరిగిన టమాటాను మధ్యలో పెట్టి.. దాని చుట్టూ కారామెల్ సాస్ పోస్తారు. ఆ తరువాత తరిగిన టమాటా పైన పాలు పోసి, అన్ని పదార్థాలను బాగా కలిపేశాడు. ఆ మిశ్రమానంతా బాగా కలిపి మంచి క్రీమ్‌లా తయారు చేశాడు. ఆ తరువాత, మిశ్రమాన్ని ఐస్ క్రీం రోల్స్‌లా తయారు చేశాడు. తయారైన ఐస్‌క్రీం రోల్స్‌ను ఒకదానిపై ఒకటి సర్వింగ్ ప్లేట్‌లో పేర్చాడు. దాని పై నుండి మళ్లీ కారామెల్, తరిగిన టమాటా ముక్కలు వేసి సర్వ్ చేస్తున్నాడు. పైగా అతడు ఈ ఐస్ క్రీమ్ తయారు చేయడానికి కేవలం 5 నిమిషాల సమయం మాత్రమే సరిపోతుందని అంటున్నాడు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ వీడియోపై నెటిజెన్లు తమ అభిప్రాయాలను తెలియజేశారు.

వీడియో చూసి నెటిజన్ల స్పందన: చాలా మంది నెటిజన్లు ఈ టమాటా ఐస్‌క్రీమ్‌పై తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి విపరీత చేష్టల వల్లే టమాటా ధరలు పెరుగుతున్నాయని ఓ వ్యక్తి వ్యాఖ్యానించారు. ఈ రుచికరమైన ఐస్ క్రీం తినడానికి పాప్ కావాలని మరొకరు చమత్కరించారు. ఆ తర్వాత మరో నెటిజన్ 'వెల్‌కమ్ టు ఇండియా' అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఇది ఐస్‌క్రీమా లేదా బుర్రియా అంటూ చాలా మంది ఆశ్చర్యపోయారు. రోటీతో ఐస్‌క్రీమ్ ఎలా తీసుకుంటారని మరో నెటిజన్ ప్రశ్నించారు.

పచ్చి వెల్లుల్లి తింటే ఎన్ని లాభాలో!

వెల్లుల్లి దాదాపు ప్రతి వంటగదిలో కనిపిస్తుంది. ఇది వంటలకు మంచి రుచి, సువాసన ఇస్తుంది. వెల్లుల్లిలో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. ఆయుర్వేదంలో పురాతన కాలం నుంచి అనేక వ్యాధుల చికిత్సకు ఔషధంగా దీన్ని ఉపయోగిస్తున్నారు. వెల్లుల్లిలో అత్యంత శక్తివంతమైన అల్లిసిన్ అనే కాంపౌండ్ ఉంది. దీని కారణంగా, వెల్లుల్లిలో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి. దీనిలో విటమిన్లు B1, B2, B3, B6, ఫోలేట్, విటమిన్ సి, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, మాంగనీస్, ఫాస్పరస్, పొటాషియం, సోడియం, జింక్ వంటి వంటి పోషకాలెన్నో ఉంటాయి. వెల్లుల్లిని ఏ రూపంలోనైనా మన డైట్‌లో చేర్చుకుంటే ఆరోగ్యానికి మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. అయితే, పచ్చి వెల్లుల్లిని ఉదయం పూట తిని నీళ్లు తాగితే మరిన్ని ప్రయోజనాలు పొందవచ్చని అంటున్నారు. డిటాక్స్‌ఫ్రి వ్యవస్థాపకురాలు, హెూలిస్టిక్ డైటీషియన్ ప్రియాంక భట్నాగర్ ఉదయాన్నే పచ్చి వెల్లుల్లిని తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు మనకు వివరించారు.

రక్తప్రసరణ మెరుగుపడుతుంది: ఉదయం ఖాళీ కడుపుతో పచ్చి వెల్లుల్లి తిని, నీళ్లు తాగితే హైపర్‌టెన్షన్ లక్షణాలు తగ్గుతాయని ప్రియాంక భట్నాగర్ అన్నారు. పచ్చి వెల్లుల్లి తింటే శరీరంలోని పోషకాలు శరీరంలో రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. వెల్లుల్లిని రోజూ తినడం వల్ల గుండెకు రక్తప్రసరణ బాగా జరుగుతుంది. శరీరం లోపల రక్తం గడ్డకట్టకుండా కాపాడుతుంది. ఇందులోని యాంటీ క్లాటింగ్ గుణాలే దీనికి కారణం. వెల్లుల్లి తింటే.. లివర్, మూత్రాశయం పనితీరు మెరుగుపడుతుంది. వెల్లుల్లిలోని సమ్మేళనాలు కాలేయంలోని విషపదార్థాలను బయటకు పంపుతాయి.

అతిసారం సమయం అవుతుంది : డయేరియాతో బాధపడేవారు, ఉదయం ఖాళీ కడుపుతో పచ్చి వెల్లుల్లి తింటే ఉపశమనం లభిస్తుంది. వెల్లుల్లి జీర్ణక్రియలో తోడ్పడుతుంది. పేగుల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. వెల్లుల్లి నాడీ వ్యవస్థకు మంచిది. ఇది ఆకలిని ప్రేరేపిస్తుంది, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.

ఒత్తిడి తగ్గిస్తుంది : బీజీబీజ్ లైఫ్‌స్టైల్ కారణంగా, ఈ రోజుల్లో ఒత్తిడి పెరిగింది. వెల్లుల్లి మీ ఒత్తిడి స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. వెల్లుల్లిలో సల్ఫర్ కాంపౌండ్ అధిక మొత్తంలో ఉంటుంది. ఇది గ్లూటాతియోన్ స్థాయిలను పెంచుతుంది. ఈ యాంటీ ఆక్సిడెంట్ ఒత్తిడికి వ్యతిరేకంగా పనిచేస్తుంది.

కొలెస్ట్రాల్ కరుగుతుంది : పచ్చి వెల్లుల్లి గుండె సంబంధ వ్యాధులకు (CVD) మెరుగ్గా పనిచేస్తుందని NCBI నివేదిక వెల్లడించింది. చెడు కొలెస్ట్రాల్ (LDL-C), ట్రైగ్లిజరైడ్ స్థాయిలను తగ్గించడంలో వెల్లుల్లి ప్రభావవంతంగా పనిచేస్తున్నట్లు కనుగొన్నారు. వెల్లుల్లిలో హ్యూమన్ 3-హైడ్రాక్సీ-3-మిథైల్‌గ్లుటరిల్-కోఎంజైమ్ A (HMG-CoA), స్క్వాలీన్ మోనో అక్సిజనేస్ వంటి అంశాలు ఉన్నాయి, ఇవి కొలెస్ట్రాల్‌ను నివారించడంలో సహాయపడతాయి.

లివర్‌కు మంచిది : లివర్ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, దాని పనితీరు మెరుగుపరచడానికి పచ్చి వెల్లుల్లి తినడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. వెల్లుల్లి లివర్ ఆరోగ్యాన్ని రక్షిస్తుంది. వెల్లుల్లిలో యాంటీ బ్యాక్టీరియల్ యాంటీ ఇన్ఫ్లమేషన్, యాంటీ వైరల్ గుణాలు ఉన్నాయి. ఇవన్నీ ఇన్‌ఫెక్షన్ల బారిన పడకుండా, ఒకవేళ ఇన్‌ఫెక్షన్లు తలెత్తినా త్వరగా కోలుకోవటానికి తోడ్పడతాయి.

బాడీ క్లీన్ అవుతుంది : వెల్లుల్లిలో అధిక మొత్తంలో సల్ఫర్ సమ్మేళనాలు అధిక మొత్తంలో ఉంటాయి. ఇది శరీర భాగాలను లోపల నుంచి శుభ్రపరుస్తుంది. వెల్లుల్లి రక్తంలో సీసం స్థాయిని తగ్గిస్తుంది. పచ్చి వెల్లుల్లి తింటే శరీరంలో ఉంటే ఫ్రీ రాడికల్స్ తొలగుతాయి.

ఎలా తినాలి? ఎక్కువ ప్రయోజనాలు పొందడానికి, వెల్లుల్లిని పచ్చిగా తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. మీరు ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో రెండు వెల్లుల్లి రెబ్బలను నమిలి, నీళ్లు తాగండి.

గ్యాస్ స్టా ఇలా క్లీన్ చేస్తే మెరిసిపోతుంది

కిచెన్ క్లీనింగ్ అనేది అతి పెద్ద టాస్క్. దీనిని ఈజిగా చేసేందుకు కొన్ని టిప్స్ ఫాలో అవ్వొచ్చు. క్లీన్ చేసేటప్పుడు పరుశుభ్రత ఆది ముఖ్యం. వంటగదిని క్లీన్ చేయడం ఓ పెద్ద పనిగా చూస్తాం. కానీ, దీనిని క్లీన్ చేసేటప్పుడు కొన్ని టిప్స్ పాటిస్తే నూనె మరకల నుండి మసాలాల వరకూ అన్ని మరకలు పోయి క్లీన్‌గా ఉంటుంది. అందుకోసం ఏమేం చిట్కాలు పాటించొచ్చో తెలుసుకుందాం.

నిమ్మరసం : గ్యాస్ స్టా క్లీనింగ్‌కి నిమ్మరసం, లొక్క రెండు బాగా పనిచేస్తాయి. వీటిని వాడి గ్యాస్‌స్టా పై మరకలని ఈజిగా తొలగించొచ్చు. ఇందుకోసం జిడ్డు మరకలపై నిమ్మ లొక్కని పెట్టి రబ్ చేయండి. కాసేపు రబ్ చేశాక నీటితో ఈ స్టాన్ క్లీన్ చేయండి.

బేకింగ్ సోడా : ఒక్క బేకింగ్ సోడా ఉంటే చాలు.. ఎన్నో పనులు చేసుకోవచ్చు. గ్యాస్ స్టాని తళతళ మెరిపించడంలో బేకింగ్ సోడా ది బెస్ట్. దీనిని కొద్దిగా తీసుకుని అందులో నిమ్మరసం లేదా వైట్ వెనిగర్ కలపి పేస్ట్‌లా చేయండి. ఇలా తయారైన పేస్టని చక్కగా గ్యాస్‌పై నేరుగా అప్లై చేసి కాసేపు ఉంచి ఆ మరకలని క్లీన్ చేయండి.

వైట్ వెనిగర్: వెనిగర్‌ని ఇంట్లోని మచ్చలు పోగొట్టేందుకు వాడుతుంటాం. కిచెన్‌లో స్టాపై మరకలు ఉంటే ముందుగా వెనిగర్ తీసుకుని ఆ మరకలపై కొద్దిగా చల్లండి. ఓ ఐదారు నిమిషాల పాటు అలానే ఉంచి ఆ తర్వాత క్లీన్ చేయండి. ఇలా చేయడం వల్ల ఈజిగా మరకలు పోతాయి.

డిష్ వాష్ లిక్విడ్ : డిష్ వాష్ లిక్విడ్ కేవలం గిన్నెలు క్లీన్ చేసేందుకు మాత్రమే కాదు. కిచెన్‌ని మెరిపించేందుకు కూడా పని చేస్తుంది. దీంతో కిచెన్‌ని మెరిపించొచ్చు. ముందుగా స్టాపై మరకలు ఉంటే స్పాంజ్‌పై కొద్దిగా లిక్విడ్ చేయండి. దీంతో స్టాని క్లీన్‌గా తోమి కడగండి. ఇలా చేయడం వల్ల స్టా క్లీన్ అవుతుంది.

ఉల్లిపాయలతో : ఉల్లిపాయలు ప్రతి ఇళ్ళల్లోనూ ఉంటాయి. వీటిని రుచికి, ఆరోగ్యానికి మాత్రమే కాదు. క్లీనింగ్‌కి కూడా వాడొచ్చని మీకు తెలుసా ఇందుకోసం మీరు ఏం చేయాలంటే కొన్ని ఉల్లిపాయ ముక్కల్ని తీసుకుని 20 నిమిషాల పాటు నీటిలో ఉడికించాలి. ఈ నీటిని కాసేపు చల్లార్నాలి. అదే నీటిని స్ప్రే చేసి ఓ ఐదారు నిమిషాలు ఉంచి చక్కగా క్లీన్ చేయాలి. ఇలా చేయడం వల్ల మరకలు పోతాయి.

మార్చి 22 మరియు 23 తేదీ ల్లో " మనస్తత్వశాస్త్రం మరియు వ్యాపార నిర్వహణలో అభివృద్ధి చెందుతున్న పోకడలు" పై జాతీయ సదస్సు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సెయింట్ జోసఫ్ కళాశాల, సైకాలజీ, కామర్స్ మరియు మేనేజ్ మెంట్ విభాగాల ఆధ్వర్యంలో మార్చి22, 23 తేదీల్లో " మనస్తత్వశాస్త్ర మరియు వ్యాపార నిర్వహణ రంగాల్లో అభివృద్ధి చెందుతున్న పోకడలు" పై రెండురోజుల జాతీయ సదస్సు నిర్వహిస్తున్న ట్లు ప్రిన్సిపాల్ డా. సిస్టర్ పైజి తెలిపారు. మనస్తత్వ శాస్త్రం మరియు వ్యాపార శాస్త్రం విభాగాలు సంయుక్తంగా సదస్సు నిర్వహించడం మంచి పరిణామంగా పేర్కొంటూ. కళాశాల ప్రిన్సిపాల్ జాతీయసదస్సు బ్రోచర్ని ఆవిష్కరించి రెండు విభాగాల అధ్యాపకులకు, విద్యార్థులకు అందజేశారు.ఈ రెండు రోజుల సదస్సు కి దేశం లోని ప్రముఖ విశ్వ విద్యాలయాల ఆచార్యులు పక్కలుగా విచ్చేసి మనస్తత్వ మరియు వ్యాపార నిర్వహణలో అభివృద్ధి, నూతన ఆవిష్కరణలు వాటి అవశ్యకత గురించి ప్రసంగాలు చేస్తారని జాతీయ సదస్సు కన్వీనర్, మనస్తత్వశాస్త్ర విభాగాధ్యక్షులు డా. డి. రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. వంద కు పైగా అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు మరియు వ్యాపారవేత్తలు హాజరు అవుతారని కో కన్వీనర్ డా. ఎన్. జ్యోతి తెలిపారు. కార్యక్రమంలో డా. భాస్కర సుధ, డా. రూపా , డా.హుదస , డా. కె. రజని, పావని, ప్రత్యూష, ప్రెస్ ఇన్ చార్జ్ డా. పి.కె. జయలక్ష్మి, పాల్గొన్నారు.రిజిస్ట్రేషన్ కోసం సంప్రదించవలసిన నంబర్ 8091719875.

22వ వార్డులో 11.5 కోట్ల అభివృద్ధి పనులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ పరిధిలోని 22 వ వార్డులో రికార్డు స్థాయిలో బుధవారం ఐదు కోట్ల రూపాయల పనులు ప్రారంభం అయ్యాయి.ఒక వార్డులో నియోజక వర్గ స్థాయిలో ఐదు కోట్లతో పనులు చేపట్టడం రికార్డు.ప్రతిపక్ష కార్పొరేటర్ ప్రాతినిధ్యం వహిస్తున్న వార్డులో మూడేళ్లలో 11 కోట్ల రూపాయల పనులు చేపట్టడం విశేషం.ఆ పనులలో ప్రధానంగా వార్డులోని ప్రధాన రహదారులలో బీటీ రోడ్లు, సీ సీ రోడ్లు వేయడం, డ్రైయిన్ కాల్వల నిర్మాణం, భూ గర్భ మురికినీటి వ్యవస్థ ను అభివృద్ధి చేయడం, ప్రధాన గెడ్డల రక్షణ గోడల నిర్మాణం వంటివి వున్నాయి. వార్డులో మొత్తం మూడు నూతన భవనాల నిర్మాణం కానున్నాయి. వార్డులోని పీతలవానిపాలెం విద్యుత్ సబ్ స్టేషన్ పక్కన కబ్జాకు గురైన స్థలాన్ని కాపాడి ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడం జరిగింది.రేసపువానిపాలెంలో కోట్ల రూపాయల విలువ చేసే స్థలాన్ని కాపాడి యువతీ యువకులకు ఆటస్థలంగా మార్చడం జరిగింది. రేసపువాని పాలెంలో కోటిన్నర తో ప్రైమరీ పాఠశాల ఆధునికరణ పూర్తి అయింది. పిఠాపురం కాలనీ మార్కెట్ ను 17.50 లక్షల రూపాయలతో పూర్తిగా ఆధునికరించి రహదారులపై ఎండలో వానలో తడుస్తూ వ్యాపారం చేసే వారిని అందులోకి మార్చడం జరిగింది. పిఠాపురం పూడా కాలనీ గ్రీన్ బెల్ట్ లో కబ్జాను తొలగించి కాలనీ వాసులు సౌకర్యార్థం వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం జరిగింది.

వార్డు ప్రధాన రహదారి అయిన కళాభారతి రోడ్ , శివాజి పాలెం,పీతలవాని పాలెం రహదారులపై వ్యాపారం చేసుకొనే వారికి ప్రత్యామ్నాయంగా పిఠాపురం మలేరియా కార్యాలయం వద్ద గుర్తించిన సురక్షిత ప్రాంతానికి తరలించడం జరిగింది. దీని వల్ల రహదారులపై ట్రాఫిక ఇబ్బందులు తొలగాయి. రహదారులపై వున్న ఇళ్ల వారి అసౌకర్యాలు తొలగిపోయాయి.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

వార్డు నుంచి స్థలం లేదన్న కారణంగా తరలిపోయిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అమరావతి సచివాలయం స్థాయి వరకూ వెళ్లి తిరిగి సాధించడం జరిగింది.ఆరోగ్య కేంద్రం పీతలవానిపాలెంలో నేడు ప్రారంభమైంది.ఆ కారణంగా వార్డు ప్రజలకు దశాబ్దాల తరువాత ప్రభుత్వ ఆస్పత్రి అందుబాటులోకి వచ్చింది. కాలనీ అసోసియేషన్ ల నిబంధనల కారణంగా సామాన్యులకు దూరమైన వార్డ్ లో రెండు పార్క్ లను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. పీతలవాని పాలెం లో కొత్తగా అంగన్వాడీ కేంద్రం కూడా అందుబాటులోకి వచ్చింది. వార్డులో గతంలో వున్న పెన్షన్ లకు అదనంగా 250 మందికి కొత్తగా ఈ మూడేళ్లలో ఇవ్వడం జరిగింది. వార్డులో మూడు ప్రధాన కూడళ్లలో రింగ్ పోల్స్ ఏర్పాటు చేసి అదునాతన విద్యుత్ లైటింగ్ సదుపాయం కల్పించడం జరిగింది.ఈ సమావేశంలో జనసేన వార్డ్ అధ్యక్షుడు పోతు వెంకట ప్రసాద్,బి జె పి వార్డ్ అధ్యక్షుడు శ్రీనివాస్, పీతల మధుసూదన్ రావు,పెసల శ్రీను, శేఖర్,పండు,వసల కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నేడు సత్తమ్మతల్లి వార్షిక జాతర

సింహాచలం, (విశాఖ సమాచారమ్): అప్పన్న సోదరి ,అదివివరం, శ్రీనివాస్ నగర్ పరిసర 14 గ్రామాల ప్రజల పాలిమేర దేవతగా పూజలందుకుంటున్న శ్రీ సత్తమ్మతల్లి వార్షిక జాతర మహోత్సవం గురువారం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అలయ అభివృద్ధి కమిటీ అధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతీ ఏటా మార్చి 14న అమ్మవారి పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకొని వార్షిక జాతరను క్రమం తప్పకుండా నిర్వహించడం జరుగుతుందని సింహాచలం దేవస్థానం ధర్మ కర్తల మండలి సభ్యుడు, సత్తమ్మ తల్లి ఆలయ అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు, అధ్యక్షులు పి.వెంకటరావులు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీనుబాబు అమ్మవారి అలంకరణ కు సంబందించిన నూతన వస్త్రాలు, వివిధ రకాల అలంకరణ సామగ్రి ని బుధవారం ఆలయ వర్గా లకు అందచేశారు..ఆరోజు ఉదయం నుంచి అమ్మవారిని భక్తులు సులభతరంగా దర్శించుకోవడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మధ్యాహ్నం అన్న సమారాధన, ఆలయం వద్ద ఉచిత ప్రసాదం, స్వచ్ఛంద సంస్థల సహకారంతో మజ్జిగ, మంచినీరు వంటి ఏర్పాట్లు కూడా చేస్తున్నామన్నారు. సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆలయ కమిటీ ప్రతినిధులు గంట్ల కనకరాజు, బలిరెడ్డి శ్రీనివాసరావు తదితరులు ఆధ్వర్యంలో ఆయా ఏర్పాట్లు చేస్తున్నట్లు వీరు చెప్పారు.ఈ సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది భారీగా విద్యుత్ దీపాలంకరణలు చేస్తుండగా భక్తులంతా అమ్మవారిని దర్శించుకొని పసుపు కుంకుమలు, ముడుపులు, మొక్కుబడులు సమర్పించుకొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వీరు కోరారు.

ప్రయోగించిన క్షణాల్లోనే పేలిపోయిన జపాన్ తొలి ప్రైవేటు రాకెట్

జపాన్ చేపట్టిన తొలి ప్రైవేటు రాకెట్ ప్రయోగం విఫలమైంది. ఈ ఘటన పశ్చిమ జపాన్‌లోని వకయమ ప్రిఫెక్చర్‌లోని లాంచ్ ప్యాడ్‌లో చోటు చేసుకొంది. స్థానిక కాలమానం ప్రకారం బుధవారం మధ్యాహ్నం దాదాపు 60 అడుగుల పొడవైన కైరోస్ రాకెట్ చిన్న ప్రభుత్వ ప్రయోగ ఉపగ్రహాన్ని తీసుకొని నింగికి ఎగిరింది. కానీ, కొన్ని క్షణాల్లోనే ఇది పేలుడుకు గురై గాల్లోనే అగ్నిగోళంలా మారిపోయింది. దీని శకలాలు చుట్టూ ఉన్న పర్వత పాదాలపై పడ్డాయి. దీంతో తక్షణమే అక్కడ ఉన్న నీటి స్ప్రింక్లర్లు పనిచేయడం మొదలుపెట్టాయి. మరోవైపు పేలుడు ఫలితంగా లాంచ్ ప్యాడ్ ఏరియా మొత్తం నల్లటి పొగ కమ్మేసింది. వాస్తవానికి ప్రయోగించిన 51 నిమిషాల్లోనే ఈ రాకెట్ ఉపగ్రహాన్ని కక్ష్యలోకి చేర్చాల్సి ఉంది.

హిందూ మహా సముద్రంలో నౌక హైజాక్..

టోక్యోకు చెందిన స్పేస్ వన్ సంస్థ ఈ రాకెట్‌ను నిర్మించింది. ఈ ప్రయోగం విజయవంతమైతే.. ఆ దేశంలో శాటిలైట్‌ను కక్ష్యలోకి ప్రవేశపెట్టిన తొలి ప్రైవేటు సంస్థగా ఇది రికార్డు సృష్టించేది. ఈ ప్రమాదంపై ఆ కంపెనీ స్పందిస్తూ "కైరోస్ రాకెట్ లాంచింగ్ ప్రక్రియ సజావుగానే సాగింది. కానీ, ప్రయోగాన్ని మధ్యలోనే ఆపేసేందుకు చర్యలు తీసుకొన్నాం" అని స్పేస్ వన్ పేర్కొంది. ఆ నిర్ణయానికి గల కారణాలను మాత్రం వెల్లడించలేదు.

ప్రపంచ వ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్న ఉపగ్రహ ప్రయోగ మార్కెట్లోకి అడుగుపెట్టాలని భావించిన జపాన్.. తాజా వైఫల్యంతో కొంత నిరాశ చెందింది. ప్రస్తుత కక్ష్యలో ఉన్న నిఘా ఉపగ్రహాల్లో సమస్యలు తెలెత్తితే వెంటనే మరోదానిని నింగిలోకి పంపే ప్రక్రియను ఈ ప్రయోగంలో విశ్లేషించాలనుకొంది.

రాకెట్ వైఫల్యాలు జపాన్‌కు కొత్తకాదు. గతేడాది ఎస్సాలాన్ ఎస్ రాకెట్ కూడా ప్రయోగించిన 50 సెకన్లలో పేలిపోయింది. మార్చిలో హెచిరి రాకెట్ కూడా పేలిపోయింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో మళ్లీ అదే శ్రేణి రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించింది. హెచిరి స్పేస్క్ ఫ్లాన్ 9 రాకెట్‌కు పోటీగా భావిస్తున్నారు. చంద్రుడిపైకి ఒక్కరోజులో వస్తువులను పంపించే సామర్థ్యం సంతరించుకొనేలా దీనిని నిర్మిస్తున్నారు.

ఈ నెల 28న 99వ పోస్టల్ డాక్ అదాలత్

ఆర్.ఎం.ఎస్.-వి. సూపరింటెండెంట్ ప్రసన్నరెడ్డి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఈ నెల 28వ తేదీ సాయంత్రం 4.00 గంటలకు ఎంవీపీ కాలనీలోని పోస్టల్ అడ్మినిస్ట్రేటివ్ కాంప్లెక్స్ భవనంలో 99వ పోస్టల్ డాక్ / ఫెన్సన్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆర్.ఎం.ఎస్.-వి. డివిజన్ సూపరింటెండెంట్ ప్రసన్న రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆర్.ఎం.ఎస్.(రైల్వే మెయిల్ సర్వీసెస్)-వి. డివిజన్ పరిధిలోని ఉత్తరాంధ్ర, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన వారు తపాలా సేవలు, పింఛన్ల వ్యవహారాలకు సంబంధించిన అంశాలపై ఫిర్యాదులను ఈ నెల 20వ తేదీ లోగా సూపరింటెండెంట్, ఆర్.ఎం.ఎస్.-వి డివిజన్ పేరుతో ఎంవీపీ కాలనీలోని పోస్టల్ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయానికి పంపించాలని ఆయన ప్రకటన ద్వారా కోరారు.

లంకెలపాలెం రోడ్లు తడి బూడిద

పరవాడ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 79 వ వార్డు లంకెలపాలెం నుండి సబ్బవరం వెళ్లే రోడ్డు మొత్తం తడి ప్లయాస్‌తో దర్శనం ఇస్తున్నాయి. బుధవారం ఉదయం చాలా మంది వాహనదారులు బైక్ మీద వెళ్తూ పడిపోతున్నారు. నిత్యం అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. గ్రామస్తులు బొగ్గు & ప్లయాస్ లారీలను ఆపి నిరసన తెలియజేశారు. ఇదే విషయంపైన అనేకసార్లు జిల్లా కలెక్టర్ కు తెలియజేసిన ఫలితం లేకపోయింది. ఈ దుమ్మురూలీ వల్ల ప్రజలు అనారోగ్య పాలవుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే దీనిపై దృష్టి సారించలేదని ప్రజలు వాపోతున్నారు. సంబంధించిన అధికారులు దీనిపై తక్షణమే దృష్టి పెట్టి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని కోరుతున్నారు.

ముఖ్యమంత్రి ఇచ్చిన భరోసా, సిఎంఆర్ఎఫ్ చెక్కును పంపిణి చేసిన డిప్యూటీ సియం

1.50 లక్షల సియం సహాయ నిధి ద్వారా సహాయం

దేవరపల్లి, (విశాఖ సమాచారమ్): పెందుర్తికి చెందిన పాపాన కోటేశ్వరరావు ప్రమాదవ శాత్తు మృతి చెందారు. కాగా కోటేశ్వరరావు భార్య పాపాన సత్యవతి ముఖ్యమంత్రి సహాయనిధికి తారువలోని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు క్యాంపు కార్యాలయంలో దరఖాస్తు చేసి డిప్యూటీ సీఎంకు తమ దీనస్థితిని చెప్పుకోగా అయన చొరవతో ఆమెకు 1,50,000 మంజూరు అయ్యాయి. చెక్ ను డిప్యూటీ సియం స్వయంగా అమెకు తారువ కార్యాలయంలో అందజేశారు.తమ కుటుంబంలో ఆర్థిక సహాయం ద్వారా తిరిగి వెలుగులు నింపిన ప్రభుత్వం పట్ల, డిప్యూటీ సియం ముత్యాల నాయుడు దయహృదయం పట్ల హర్షం వ్యక్తం చేసారు. అయన వెంట నాయకులు కూచ సూర్యనారాయణ వీడికాడ మండల వైసీపీ అధ్యక్షులు రాజబాబు ఉన్నారు.

15న కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ వార్షిక జాతీయ సమావేశం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం పురస్కరించుకుని జాతీయ స్థాయి శిక్షణా సెషన్‌తో పాటు వార్షిక జాతీయ సమావేశం ఈ నెల 15న జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 10 నుంచి సాయంత్రం 4.30 వరకు నిర్వహిస్తున్నట్లు కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వికాస్ పాండే తెలియజేశారు. బుధవారం హోటల్ దస్పల్లా సమావేశ మందిరంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వినియోగదారుల హక్కులు, బాధ్యతలు, వినియోగదారుల చట్టంపై అవగాహన,శిక్షణ జాతీయ సమావేశంలో హాజరైన వారికి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ ఈనెల 15న శుక్రవారం నిర్వహించే జాతీయస్థాయి వార్షిక సమావేశం, శిక్షణ కార్యక్రమానికి ఎటువంటి రుసుములు చెల్లించనవసరం లేదన్నారు. వార్షిక జాతీయ సమావేశంలో పాల్గొనే వారందరికీ ఉచిత కిట్లు అందజేయబడతాయని తెలిపారు.

దేశంలోనూ, రాష్ట్రాల్లోనూ అనేక చట్టాలు ఉన్నప్పటికీ వినియోగదారులకి ఇప్పటికీ అన్యాయం జరుగుతూనే ఉందని, అందుకనే జాతీయ స్థాయిలో వినియోగదారుల తరపున కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ వినియోగదారుల హక్కులను కాపాడుతూ, చట్టపరంగా వారికి జరుగుతున్న అన్యాయాలను, సమస్యలపై పరిష్కారానికి ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ సమావేశానికి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులను కూడా ఆహ్వానించడమైనదని తెలిపారు.

కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ వినియోగదారుల హక్కులను కాపాడుతూ, చట్టపరంగా వారికి జరుగుతున్న అన్యాయాలను, సమస్యలపై పరిష్కారానికి ప్రయత్నం చేస్తుందన్నారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అసిస్టెంట్ సప్లై ఆఫీసర్ మురళీనాథ్ మాట్లాడుతూ

జాతీయ స్థాయిలో వినియోగదారుల హక్కులు, బాధ్యతలు వారి సమస్యలు పరిష్కరించుటకు కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షులైన డాక్టర్ వికాస్ పాండే వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా వినియోగదారులకు అవగాహన కల్పించడం చాలా అనందంగా ఉందని, అందుకు వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ సమావేశంలో కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ జాతీయ ఉపాధ్యక్షులు విశ్వనాథ్, జాతీయ, రాష్ట్ర నాయకులు చాంద్, దుర్గారావు, చంద్రశేఖర్, ప్రసాద్ రాజు, బి.ఎన్.బి శంకర్, వినిత పాండే, వెంకటలక్ష్మి, సాగర్, జవన్, చంద్రమౌళి, జవరత్నం, కళ్యాణ్, జుగల్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

కవయిత్రి మొల్ల జయంతి ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): చంద్ర మౌళిశ్వరి శాలివాహన (కుమ్మరి) సేవాసంఘం, పార్వతీపురం వారి ఆధ్వర్యంలో దేవర ఏధి ప్రధాన రహదారి పై ఏర్పాటు చేసిన కవయిత్రి మొల్ల అమ్మ వారి జయంతి కార్యక్రమం నేడు నిర్వహిస్తున్న శుభ సందర్భంగా ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు అలజంగి జోగారావు ని ఆహ్వానించగా విచ్చేసిన ఎమ్మెల్యే అమ్మవారికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం శాలివాహన కుమ్మరి సేవా సంఘం సభ్యులు, ప్రజలు అంతా కలిసి ఎమ్మెల్యే రాకతో సంతోషిస్తూ వాటిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వారి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రాగా తప్పక వాటిని పరిష్కరించడం జరుగుతుందని, అలానే మీరంతా కూడా ఉమ్మడిగా సీఎం వైయస్ జగన్మోహన్రెడ్డి ని మళ్లీ గెలిపించు కోవాలని ఎమ్మెల్యే పిలుపు ఇవ్వగా, తామంతా జగన్ కే మద్దతుగా నిలవడం జరుగుతుంది అని ఎమ్మెల్యే గా తమరికి గెలిపించుకునీ జగన్ రుణం తీర్చుకుంటాము అని వారంతా మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, జిల్లా పార్టీ జనరల్ సెక్రటరీ వెంపలి గురు రాజు, శాలివాహన సంఘం అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

25 శాతం ఉచిత సీట్ల గోడ పత్రిక ఆవిష్కరణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పేద విద్యార్థుల కు ప్రైవేట్ .అనయిడెడ్ పాటశాలలో 25 శాతం. ఒకటవ తరగతి లో 5 నుండి 6 ఏళ్ళు వయసున్న పిల్లలకు ఉచిత ప్రవేశం ప్రభుత్వం. విద్యా హక్కు చట్టం లో సెక్షన్.12.(1)(సి)క్రింద కల్పిస్తోంది.ఈ అంశం పై బాల వికాస ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ రూపొందించిన గోడ పత్రిక ను బుధ వారం.. ఏ యు. సోషల్ వర్క్ విభాగ యు అధిపతి. డాక్టర్ హరనాథ్.విభాగం అవరణ లో అవిష్కరించారు అయన మాట్లాడుతూ. విద్య..పైద్యం నకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నది అని తల్లి దండ్రులు తమ పిల్లలను చిద్వించి ఉన్నత శిఖరాలను అధిరోహించే లా పాట్టు హించాలని అన్నారు. సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి నర వ ప్రకాశ రావు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను.సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు.

ఉచిత ప్రవేశాలకు ఆఖరు తేదీ ఈ నెల 25 అని. తల్లి దండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యా శాఖ మరింత ప్రచార ము కల్పించ వలసిన అవసరం ఉందని అన్నారు మరన్ని వివరాలకు జిల్లా విద్యా శాఖ అధికారుల ను సప్రదించాలని అన్నారు సమావేశం డాక్టర్ బాబ్జీ సోషల్ వర్క్ విద్యార్థులు పాల్గొన్నారు.ఈ పోస్టర్ లని అన్ని వి ద్యా లయములకు పంపడం జరుగు దుంది అని నర వ ప్రకాశ. రావు తెలిపారు.

గ్రామాల్లో అభివృద్ధికి కొదువలేదు

సంక్షేమానికి అడ్డు లేదు

కోటపాడు, (విశాఖ సమాచారమ్): వైసీపీ ప్రభుత్వం ఏర్పడినాటి నుండి నేటి వరకు ఎక్కడ అభివృద్ధికి కొదువ లేకుండా ప్రజలకు మౌళిక సదుపాయాలు అందుబాటులో తేస్తున్నామని, అదేవిధంగా సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరువ చేస్తున్న ప్రభుత్వం తమదని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు తెలిపారు. అనంతరం అభివృద్ధి పనులను ప్రారంభించారు.

మండలంలోని వారాడ గ్రామపంచాయతీ శివారు గ్రామం యడ్లవానిపాలెంలో నూతన నిర్మించిన సామాజిక భవనం, అనుకొని ప్రహరీ గోడ, శిలాఫలకాన్ని మంత్రి ఆవిష్కరించారు.

వారాడ - ఆర్.వై.అగ్రహారం నుండి యడ్లవానిపాలెం వరకు 1.12 కోట్ల రూపాయల APRRP (AIIB) నిధులతో నిర్మాణం పూర్తి చేసుకున్న 650 మీటర్ల సిసి రోడ్ ను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి జగన్మోహన్ పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు నాయకులు పాల్గొన్నారు.

విలేకరులకు ఎన్నికల ప్రక్రియపై అవగాహన ఉండాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా వారు ఎన్నికల ప్రక్రియ పై క్షుణ్ణమైన అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి చెప్పారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల ముందస్తు ఏర్పాట్లపై విలేకరులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో ప్రెస్ మీడియా పాత్ర చాలా కీలకమని, ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను అనుసరించి మీడియా వారు నడుచుకోవాలన్నారు. మీడియా వారికి ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని తెలియజేసేందుకు కలెక్టర్ కార్యాలయంలో ఒక మీడియా సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల ప్రక్రియను ప్రజలకు తెలియజేసేందుకు మీడియా వారికి ఎన్నికల కమిషన్ వారిచే అథారిటీ లెటర్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎన్నికలకు ముందు నామినేషన్ ప్రక్రియలో ఎటువంటి నిబంధనలను అనుసరించాలి నామినేషన్ల పరిశీలన తుది జాబితా, ఓటింగ్ పై ప్రజలకు అవగాహన కల్పించడం, ఓటింగ్ ప్రక్రియ ఏ విధంగా జరుగుతుంది తమ ఓటు ఏ పోలింగ్ బూత్ లో ఉన్నది తెలుసుకునే పద్ధతులను గూర్చి ప్రసారం చేస్తూ ఉండాలన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు ఒక వారధిగా అనుసంధానకర్తగా మీడియా తనవంతు పాత్ర పోషించాలన్నారు. అదేవిధంగా పోలింగ్ రోజున, పోలింగ్ అనంతరం పూర్తి వాస్తవాలను మాత్రమే ప్రసారం చేస్తూ ఉండాలన్నారు. మీడియా నిబద్ధతతో పనిచేయాలని ఎలక్షన్ అధికారులకు వాస్తవాలను తెలిసే విధంగా ప్రసారాలు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిఎంసి కమిటీ నోడల్ అధికారి జి.వి. లక్ష్మి, డిపిఆర్ఓ డి.సాయిబాబా, ఎక్సైండిచర్ నోడల్ అధికారి జి సత్యనారాయణ పాల్గొన్నారు.

అక్రమ గ్రావెల్ మాఫియా అరికట్టాలి : కార్పోరేటర్ శ్రీనివాస్

పరవాడ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 79 వ వార్డు పరిధి దేశపాత్రునిపాలెం లో కొత్తగా నిర్మిస్తున్న హౌసింగ్ కాలనీలలో గ్రావెల్ మాఫియా విచ్చలవిడిగా గ్రావెల్ తరలిస్తున్న ఏరియాలను కార్పొరేటర్. రౌతు శ్రీనివాస్ బుధవారం సందర్శించారు. ఈ గ్రావెల్ మాఫియాలను అరికట్టాలని వారిపై చర్య తీసుకోవాలని స్థానిక ఎమ్మార్వోను కోరారు . వీరిపై చర్య తీసుకోకపోతే రానున్న కాలంలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు.

ఉత్తమ ప్రతిభ అవార్డు సాధించిన అనకాపల్లి రవీంద్ర భారతి స్కూల్ విద్యార్థి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): సుపీర్ ఇండియా సంస్థ ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో నిర్వహించిన సర్ సివి రామన్ యంగ్ జినియస్ అవార్డుల ప్రతిభ పరీక్షలలో రవీంద్ర భారతి స్కూల్ అనకాపల్లి బ్రాంచ్ లో ఏడవ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థి డి శ్రీమన్నారాయణ ఉత్తమ ప్రతిభ చూపినట్లు ప్రిన్సిపల్ జగదీష్ తెలిపారు. జిల్లాస్థాయిలో మొదటి మొదటి స్థానం దక్కించుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రవీంద్ర భారతి మేనేజ్మెంట్ మరియు స్టాఫ్ ఏతద్వారా అభినందించారు.

ఘనంగా అధ్యాపకులు అసోసియేషన్ క్యాలెండరు విడుదల

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ప్రభుత్వ జూనియర్ కళాశాల పార్వతీపురం ఆవరణలో ఉన్న డిఐఈఓ ఆఫీసులో శ్రీమతి డి. మంజుల వీణ చేతుల మీదుగా ట్రైబల్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ లెక్చరర్స్ అసోసియేషన్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది .ఈ కార్యక్రమంలో ట్రీయిలా అధ్యాపకులు స్టేట్ ట్రెజరర్ గణపతి నాయుడు అధ్యాపకులు జగన శ్రీనివాసరావు ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ అసోసియేషన్ సభ్యులు ఆకుల రాజు ,తెర్లి రవికుమార్ అధ్యాపకులు తెర్లి మల్లికార్జున రావు పాల్గొన్నారు.

నామినేషన్ల చివరి రోజు వరకు ఓటరుగా నమోదు కావచ్చు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్ల చివరి రోజు వరకు ఓటరుగా నమోదు కావడానికి ఫారం 6 సమర్పించవచ్చని జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ఎన్నికల సంబంధిత అంశాల పట్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు సజావుగా ప్రశాంతంగా నిర్వహించుటకు అన్ని చర్యలు తీసుకున్నామని ఆమె స్పష్టం చేశారు. తుది ఓటరు జాబితా ప్రకటన అనంతరం అందిన పిర్యాదులు, మీడియా నివేదికల ఆధారంగా విచారణ జరిపి 1305 తొలగింపులు చేపట్టడం జరిగిందని వాటిలో పాలకొండ నియోజక వర్గంలో 914, కురుపాం నియోజక వర్గంలో 338, పార్వతీపురం నియోజక వర్గంలో 355, సాలూరు నియోజక వర్గంలో 88 ఉన్నాయని వివరించారు. జిల్లాలో 769 లోకేషన్లలో 1031 పోలింగు కేంద్రాలు ఉన్నాయని ఆమె చెప్పారు. 26 పోలింగు స్టేషన్ల లోకేషన్లు, 244 పోలింగు కేంద్రాల పేర్లు మార్పుకు ఎన్నికల కమిషనుకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో ఇన్ ఛార్జ్ జిల్లా రెవిన్యూ అధికారి జి కేశవ నాయుడు, బహుజన సమాజ్ పార్టీ ప్రతినిధి తామరఖండి వెంకట రమణ, సిపిఐ (ఎం) ప్రతినిధి రెడ్డి వేణు, వై ఎస్ ఆర్ సిపి ప్రతినిధి సి హెచ్ సంతోష్ కుమార్, లోక్ సత్తా ప్రతినిధి కొత్తకోట పాపా రావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఏ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంత ప్రభుత్వ ఉదాసీనమైతేనేం.. మరి ఇంత నిర్లక్ష్యమా..

ప్రభుత్వ అధికారులకు ప్రజల ధనం అంటే విలువ లేకుండా పోయింది. ప్రజలు డబ్బుతో జీతాలు తీసుకుంటూ వారు కట్టిన పన్నులతో యంత్రాగాన్ని నడుపుతూ ప్రజాధనాన్ని రోడ్డుపాలు చేస్తున్నారు. ఈ ఘటన కడప జిల్లా బద్వేలులో జరిగింది. పశువులకు వేయాల్సిన వ్యాక్సిన్ మందులను సిరంజిలను ఎక్స్పైరీ డేట్ ఇంకా ఉండగానే రోడ్డుపాలు చేశారు. పశువైద్యాధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట ఈ సంఘటన. బద్వేల్ పొరుమామిళ్ల బైపాస్ రోడ్డు నాగులచెరువు వద్ద వ్యాక్సిన్లు, సిరెంజులు పారవేసి దర్శనమిచ్చాయి. పశువుల వ్యాక్సినేషన్ మందులు, సిరంజులు.. పెద్ద మొత్తంలో పారవేయడంపై స్థానికుల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. అధికారుల తీరును తప్పుపట్టారు ప్రజలు. నిర్లక్ష్యానికి పరాకాష్టగా పశువైద్యాధికారుల వ్యవహారం ఉండని మండిపడుతున్నారు. పారవేసిన మందులపై ఎక్స్పైరీ డేట్ 8వ నెల 24వ సంవత్సరం వరకు ఉన్నప్పటికీ రోడ్డుపై దర్శనమిచ్చాయి.

ఈ విధంగా వ్యాక్సిన్ మందులను రోడ్డుపై పారవేయడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నోరులేని జీవాలకు సంబంధించిన మందులను ఇలా రోడ్డు పక్కన పారేయడంపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలంటున్నారు రైతులు. పాడవని మందులను ఇలా బయట పారేయడం ఏమిటని పశువులకు వ్యాక్సిన్ దొరకనానా ఇబ్బందులు పడుతుంటే ఉన్న వ్యాక్సిన్లు తీసుకువెళ్లి రోడ్డు పాలు చేస్తున్నారని పశువైద్యాధికారుల తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ కాలం చెల్లిన వాటినైనా నిషిద్ధ ప్రదేశంలో కాల్చడం కానీ గొయ్యి తీసి పూడ్చటం కానీ చేయాలని.. అలా కాకుండా ఇలా రోడ్డు పక్కన పడవేస్తే వాటి వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని స్థానికులు అంటున్నారు. ఏది ఏమైనా పశు వైద్యశాఖ అధికారుల తీరుపై స్థానికులు మండిపడుతున్నారు.

విశ్వకర్మ సేవా సంఘం ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఎం.వి.వి. సత్యనారాయణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ స్థానిక జీవీఎంసీ 10 వ వార్డు రవీంద్ర నగర్ లో విశ్వకర్మ ఆత్మీయ సమావేశం బుధవారం ఉదయం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పార్లమెంట్ సభ్యులు, తూర్పు వైసిపి సమన్వయకర్త ఎం.వి.వి. సత్యనారాయణ విచ్చేశారు. తొలుతగా కాశీ విశ్వేశ్వర స్వామి వారి దర్శనానంతరము స్థానిక కాలనీవాసులతో మాట్లాడారు.ఈ కాలనీలో ఇప్పటికే కొన్ని కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. రానున్న ఎన్నికల్లో ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రతి ఒక్కరు మద్దతుగా నిలవాలన్నారు. కాలనీ మరింత అభివృద్ధికి దోహదపడేందుకు తమ వంతు కృషి చేస్తానని అలయ అభివృద్ధి పనులకు కూడా అభివృద్ధి చేసేందుకు, మరింత కృషి చేస్తానని స్థానికులకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు కానూరు శశి కుమార్, కార్యదర్శి ఎం మల్లేశ్వరరావు, బోండా శ్రీనివాసరావు, సంఘ సభ్యులు స్థానికులు పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

పేదవాడి సొంతింటికల సాకారం కావాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రతి పేదవానికి సొంతింటి సాకారం కావాలని ఏపీ రియముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయం, ముఖ్యమంత్రి తన సుదీర్ఘ పాదయాత్రలో ఇచ్చిన హామీల్లో ప్రతి పేదవానికి సొంత ఇంటి కల నెరవేర్చడానికి కృషి చేశారని పార్లమెంట్ సభ్యులు, తూర్పు వైసిపి సమన్వయకర్త ఎం.వి.వి. సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు బుధవారం ఎంపీపీ కాలనీ, ఏఎస్ రాజా కాలేజ్ గ్రౌండ్ లో నిర్వహించిన వైయస్సార్ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి తొలుతగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ చేసి ఎం.వి.వి. మాట్లాడుతూ ప్రతి పేదవాడి సొంతింటికల సాకారం కావాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని అన్నారు.విద్య, వైద్యం, ఉపాధికి పెద్ద పేట వేసిన ముఖ్యమంత్రి గారు పేదవాడు సొంత ఇల్లు కలిగివుండే విదంగా ఇళ్ల స్థలాలు మంజూరు చేసారని అన్నారు. లిఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారిని ఆలోచన వలన ప్రతి పేదవాడికి సొంత ఇంటి కలనేడు నిజమైందని, గత ప్రభుత్వాలు అర్హత ఉన్న పేదవాడిని విస్మరించిందని ఆయన అన్నారు, గత 2019 ఎన్నికలలో ఏపీ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు 100% నెరవేర్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అర్బన్ ప్రాంతంలో 50 గజాలు రూరల్ ప్రాంతంలో, 75 గజాలు ఇచ్చారని ఇప్పటికే తూర్పు నియోజకవర్గం లో 30 వేల మందికి పైగా ఇళ్ల పట్టాలు ఇచ్చామన్నారు. అదేవిధంగా ఇంటింటికి రేషన్ బియ్యము,అర్హులకు సంక్షేమ పథకాలు, ఫీజు రియంబర్స్మెంట్ ద్వారా ఎంతోమంది ఉన్నత ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. ఏపీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి 12 శాతం ఉన్న పేదరికం ఆంధ్రప్రదేశ్లో అరు శాతం వరకు తగ్గింది అన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే ఏపీ ముఖ్యమంత్రిగా మిమరలే వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారిని ఆశీర్వదించాలన్నారు.

కార్యక్రమంలో భాగంగా తూర్పు నియోజకవర్గంలో ఇప్పటివరకు 23109 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నగా ఈరోజు 10852 పట్టాల పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు. తదుపరి మిగతా వారికి త్వరలోనేపట్టాల పంపిణిచేస్తామన్నారు.అదేవిధంగా కార్యక్రమానికి ముందుగా టీడీపీ, జనసేన సోషల్ మీడియా మాఫియా ట్రోలింగ్ లకు మనస్థాపం చెంది ఆత్మహత్యకు పాల్పడిన గీతాంజలి కుటుంబానికి సంఘీభావంగా ఈ కార్యక్రమంలో కాసేపు మౌనం కాసేపు సంతాపం ప్రకటించారు.ఈ కార్యక్రమంలో

జోనల్ కమిషనర్ విజయలక్ష్మి, ఏపీడీలు కే దుర్గాప్రసాద్, ఎన్ గంగాధర్, గోపాలపురం పరిశీలకులు గన్నమనేని వెంకటేశ్వరరావు, తూర్పు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు మెల్లి అప్పారావు, నగర మహిళా అధ్యక్షురాలు కృపా జ్యోతి, కార్పొరేటర్లు, తూర్పు నియోజకవర్గం వివిధ వార్డుల ఇన్చార్జిలు అధ్యక్షులు, కమ్యూనిటీ సీవోలు వెల్ఫేర్ కార్యకర్తలు అర్బేలు వాలంటీర్లు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

బోర్డు మాజీ సభ్యులతో వచ్చే ఇతరులను శ్రీవారి దర్శనానికి అనుమతించం : తితిదే

తిరుమల: తితిదే ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు కొందరు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని తితిదే ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఆక్షేపించారు.

బోర్డు మాజీ సభ్యులకు సంవత్సరంలో కొన్నిసార్లు కుటుంబసభ్యుల(తల్లిదండ్రులు, భార్య, పిల్లలు)తో కలిసి శ్రీవారి దర్శనం చేసుకునే అవకాశం ఉందన్నారు. అయితే, కొందరు మాత్రం నిబంధనలకు విరుద్ధంగా ఇతరులను వెంటబెట్టుకొని వస్తున్నారని తెలిపారు. ఇలా దర్శనానికి పదే పదే రావడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు.

ఇకపై కుటుంబసభ్యులను కాకుండా ఇతరులను వెంట తీసుకొస్తే.. వారిని శ్రీవారి దర్శనానికి అనుమతించేది లేదని తాజాగా జరిగిన బోర్డు సమావేశంలో స్పష్టం చేశారు.

అభ్యర్థుల ప్రతీ ఖర్చును లెక్కిస్తాం

విజయనగరం: ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ప్రతి ఖర్చును లెక్కిస్తామని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి స్పష్టం చేశారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం తన ఛాంబర్ లో సమావేశాన్ని నిర్వహించారు. ఓట్ల జాబితా సవరణలో భాగంగా, ఈ వారంలో వచ్చిన దరఖాస్తులు, ఫిర్యాదులు, తొలగింపులు సంబంధించిన వివరాలను వెల్లడించారు. అభ్యర్థుల ఖర్చులకు సంబంధించి పాటించాల్సిన నియమ నిబంధనలను ఈ సందర్భంగా కలెక్టర్ వివరించారు. అభ్యర్థులు చేసే ప్రతి ఖర్చును లెక్కించడం జరుగుతుందని చెప్పారు. దీని కోసం ప్రత్యేక బృందాలను కూడా నియమించామని, వీడియో రికార్డింగ్ కూడా చేస్తామని తెలిపారు. ఖర్చులకు సంబంధించిన అంశాలను వివరించారు. యాంప్లిఫయర్లు, వాహనాలు, సమావేశ మందిరాలు, మైక్ సెట్లు, ఫ్లెక్సీలు, బ్యానర్లు, రాలీ నిర్వహణకు అయ్యే ఖర్చు తదితర వివరాలను వెల్లడించారు. మార్కెట్లో ఉన్నధరల ఆధారంగానే వీటిని నిర్ణయించడం జరిగిందని, ఈ ధరలపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని రాజకీయ పార్టీలను కోరారు. కౌంటింగ్ సెంటర్ల ఏర్పాటుపై రాజకీయ పార్టీల అభిప్రాయాలను తెలుసుకున్నారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, అసిస్టెంట్ కలెక్టర్ వెంకట శ్రవినాగ్, వ్యయ నోడల్ ఆఫీసర్ అరుణకుమారి, ఇఆర్వోలు, తాసిల్దార్లు, డిప్యూటీ తాసిల్దారులు, ఎన్నికల సూపరింటెండెంట్ ప్రభాకర్, సిబ్బంది, రాజకీయ పార్టీల ప్రతినిధులు రొంగలి పోతన్న, శ్రీనివాసరెడ్డి, నరసింహారావు, రెడ్డి శంకర్రావు, సోములు తదితరులు పాల్గొన్నారు.

టీడిపినీ వీడిన చిన అంకలాం పంచాయతీ సర్పంచ్, వర్గం

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): నేడు స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు సమక్షంలో సొంత గూటికి చేరుకున్న సర్పంచ్, వర్గం పార్టీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే అలజంగి జోగారావుతమ గ్రామం అభివృద్ధి వైసీపీ తోనే సాధ్యమని నమ్మిన గ్రామ పంచాయతీ సర్పంచ్, వర్గం అంతా కలిసి ఎమ్మెల్యే సమక్షంలో తిరిగి చేరితమ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంతో పాటు ఇటీవలనే వంతెన సహితం మంజూరు చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి ని మళ్లీ తమ శాసనసభ్యులు అలజంగి జోగారావు ద్వారా గెలిపించుకోడమే తమ ప్రధాన బాధ్యత అని నమ్మిన గ్రామం ప్రజలు అంతా టిడిపి తో తమ గ్రామం అభివృద్ధి అసాధ్యం అని, మళ్లీ వచ్చేది వైసీపీ ప్రభుత్వమే అని నమ్మి నేడు గ్రామ సర్పంచ్ పోల తిరుపతి రావు, అప్పల నరసమ్మ తో పాటుగా ఆయన ప్రధాన అనుచరగణం, కార్యకర్తలు అంతా కలిసి నేడు క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వాళ్ళందరికీ పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించి మనమంతా ఒక కుటుంబంలా కలిసిమెలిసి పని చేసి మన అందరి నాయకులు సీఎం వైయస్ జగన్మోహన్రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకునే బాధ్యత మన అందరిపై కలదు అని ఎమ్మెల్యే తెలుపుతూ తమకి మన వైసీపీ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు సర్పంచ్ పోల తిరుపతి రావు, నియోజకవర్గ సీనియర్ నాయకులు పోల సత్యన్నారాయణ, జిల్లా పార్టీ జనరల్ సెక్రటరీ వెంపలి గరుడరాజు, గ్రామం నాయకులు పోల బలరాం నాయుడు, డోకుల మునల నాయుడు, బోను నూకల నాయుడు, పోల సత్యం, గొరినాయుడు, బెహరా జోగులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘ సమావేశంలో వైద్య, విద్య సేవలపై ప్రశ్నించిన భీమిలి జడ్పిటిసి

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన విద్య,వైద్య సేవల నాలుగవ స్థాయి సంఘ సమావేశంలో భీమిలి పట్నం జడ్పిటిసి నాలుగో స్థాయి సంఘ సభ్యులు గాదు వెంకటప్పుడు పాల్గొని మాట్లాడారు ముందుగా గత సమావేశంలో కేజిహెచ్ లో వైద్య సేవలు అందరికీ పూర్తిస్థాయిలో అందడం లేదని పేషెంట్లకు బెడ్లు లేక చాలా మంది వరండాల్లో ఉంటున్నారని మరియు బాత్రూములు అపరిశుభ్రంగా ఉంటున్నాయని పేషంట్లపై వైద్య సిబ్బంది ప్రవర్తన సరిగా లేకపోవడం తదితర సమస్యల పరిష్కరించాలని వెంకటప్ప డు కోరారు , ఈ సమస్యలపై జిల్లా పరిషత్ ముఖ్యకారణ నిర్వహణ అధికారి పోలినాయుడు వివరిస్తూ కేజిహెచ్ లో సమస్యలపై తీసుకున్న చర్యలను భీమిలి జడ్పిటిసి వెంకటప్పడకు రాతపూర్వకంగా అందజేశారు అనంతరం వెంకటప్పుడు మాట్లాడుతూ భీమిలిలో ఎన్నో ఏళ్లుగా ఉన్న సెంటెన్స్ పాఠశాలకు ప్రభుత్వము నిధులు మంజూరు చేయకపోవడంపై ప్రస్తుత సెంటెన్స్ పాఠశాల మూసివేస్తున్నట్లు పాఠశాల యాజమాన్యం వారు తెలిపారని సదరు పాఠశాల మూసివేయడంపై ప్రజల ఆగ్రహం వెలిబుచ్చుచున్నారని ఆయన వ్యక్తం చేశారు ఇటువంటి సమస్యలపై పరిష్కార మార్గాలు చేయాలని ఈ సందర్భంగా సమావేశంలో కోరారు.

రానున్న సాధారణ ఎన్నికల్లో వైసీపీకి తిరుగులేని విజయాన్ని సాధించాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): వచ్చే 2024 సాధారణ ఎన్నికల్లో వైసీపీ అధినేత వైయస్ జగన్ సారథ్యంలో రెండవ సారి ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో ప్రతీ ఒక్క కార్యకర్త కూడా కీలక భూమిక పోషించి మన పార్వతీపురం నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీతో గెలిచేందుకు మనం అంతా కూడా కష్టపడి పని చేయాలని స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు పురపాలక సంఘం, 23, 24 , 25వ పోలింగ్ బూత్ల పరిధిలో గల 20 %, 21 వార్డుల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులతో కలిసి ఎస్ ఏం పి నగర్ లో గల సచివాలయం కన్వీనర్ సామల లలిత నివాసం వద్ద నేడు సమీక్షా సమావేశం నిర్వహించి వచ్చే ఎన్నికల్లో ఎలా ముందుకు వెళ్లాలి, వైసీపీ కి అత్యధిక పోలింగ్ ఎలా నమోదు చేయాలి అన్న అంశంలపై అందరికీ దిశా నిర్దేశం చేయడం జరిగినది. బూత్ పరిధిలో గల ప్రతీ ఒక్క ఓటర్ నీ కూడా మనం నేరుగా కలుసుకుని మన జగనన్న ప్రభుత్వం వారికి చేసిన మేలును తెలియ చేయడం పాటుగా మన భవిష్యత్ మరింత బాగుండాలి అన్నా, సంక్షేమ, అభివృద్ధి పథకాలు మును ముందు కొనసాగాలన్నా అందరూ కూడా తప్పక వైయస్ జగన్ కి మద్దతుగా నిలిచి మన ప్రజా ప్రభుత్వాన్ని కాపాడు కోవాల్సిన అవసరం ఉందన్న విషయం అందరికీ తెలియచేసి మన 23, 24, 25వ పోలింగ్ బూత్ లో పూర్తి స్థాయిలో మెజారిటీ సాధించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే అందరికీ పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, సచివాలయం కన్వీనర్లు సామల లలిత, చందాన ఆనంద్, మెహర్ రాజేష్, నాయకులు జక్కు చిన్నం నాయుడు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు, గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే సృజ్ఞానం అంటున్న యూత్ ప్రెసిడెంట్ ఇల్లాపు

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): ఆనందపురం మండలం ఉన్నత పాఠశాల లో విశాఖ జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి ఇల్లాపు వెంకట్ జగన్ ముఖ్య అతిథిగా ఉపాధ్యాయ సిబ్బంది అధ్యర్యంలో వనంతోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది

కార్యక్రమం కి విచ్చేసిన వెంకట్ జగన్ కి ఉపాధ్యాయ సిబ్బంది పుష్ప గుచ్చం అందించి సాదర స్వాగతం పలికారు.

మంచి క్రమశిక్షణతో పాటు వినయ విధేయతలు కనపరుస్తూ చదువుల్లో మందుండే 10 వ తరగతి విద్యార్థిని హాసిని కి తన సొంత నిధులతో ఇల్లాపు వెంకట్ జగన్ 3000 రూ నగదు పురస్కారాన్ని ఆయన చేతులు మీదుగా అందించడం జరిగింది.

వనంతోత్సవ కార్యక్రమం లోభాగంగా విద్యార్థినిలు నృత్యాలు చేసి సందడి చేయడం జరిగింది.కుమారి హాసిని చేసిన నృత్యం అందరిని ఆకట్టుకున్నాయి.

కార్యక్రమం ను ఉద్దేశించి వెంకట్ జగన్ మాట్లాడుతూ మీ ముందు మాట్లాడుతున్న నేను ఒకప్పుడు మీలాంటి విద్యార్థినే అని,నాకు విద్య పట్ల మక్కువ ఎక్కువ మేము చదువుకునే రోజుల్లో మీకు ఉన్నంత విద్యా పథకాలు గాని,మౌళిక సదుపాయాలు గాని లేవని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్యా విధానం లో నూతన సంస్కరణలు తో పలు పథకాలు అమలు చేసారని,ఆయన అందించిన పథకాలు ను సద్వినియోగం చేసుకొని మంచి క్రమశిక్షణ తో బాగా చదివుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని పుట్టిన ఊరు కి తల్లిదండ్రులు విద్య నేర్పిన గురువులు కి మంచి పేరు తేవాలని, స్కూల్ కి అవసరమయ్యే ఏ సహాయం చేయాలన్నా ముందుంటానని అలాగే ప్రధానోపాధ్యాయులు వారితో మమేకమై స్కూల్ కి మంచి కళావేదిక నిర్మాణం చేపడతానని,2024 సం లో పదవ తరగతి లో జిల్లా స్థాయి లో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థి కి 1లక్ష రూ. మండల స్థాయి కి 10 వేలు రూ,స్కూల్ స్థాయి లో ఒక్కో విద్యార్థికి 5వేలు రూ బహుమతి నా సొంత నిధులు తో అందించడం జరుగుతుంది అని, విద్యతోనే సృజ్ఞానం చిక్కటి భవిష్యత్తు అనే మాటను ఎవరు మరవ కూడదని స్ఫూర్తి నింపుతూ మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి. సన్యాసి రావు - మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాగం స్వాతి సుధాకర్ - గొట్టిపల్లి పంచాయతీ యువజన నాయకుడు బుత్తల రాజేష్ - తెల్లాపు గోవింద్ - ప్రసాద్ కిశోర్ - సాయి - క్రిను - తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యం పోషణ పై గ్రామైక్య సంఘాలకు శిక్షణ

పద్మనాభం, (విశాఖ సమాచారమ్): పద్మనాభ మండలం గ్రామైక్య సంఘాల పరిధిలోని వివో ఏ లకు ఎఫ్ ఎన్ హెచ్ డబ్ల్యూ పై మంగళవారం నుండి శిక్షణ జరుగుతుందని పద్మనాభం ఏపిఎం వి ప్రభాకర్ తెలిపారు ఈ శిక్షణలో మహిళల ఆరోగ్య రక్షణ పై గర్భిణీలు బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలు టీకాలు పౌష్టికా హారం గురించి కిశోర బాలికలతో సంఘంలు ఏర్పాటు వారికి సుచి శుభ్రతపై శిక్షణ ఇవ్వడం బాల బాలికలకు సమాన అవకాశాలు కల్పించడం అంగన్వాడీలలో లభించే సేవలు మొదలైన అంశాల గురించి రెండవ రోజైన బుధవారం శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు కార్యక్రమానికి డిఆర్డిఏ పథక సంచాలకులు హాజరై ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివోలు శిక్షణలో నేర్చుకున్న అంశాలను చిన్న సంఘము గ్రామ సంఘము స్థాయిలో ప్రతి మహిళకు పూర్తి అవగాహన కల్పించాలని వారు ప్రభుత్వం వివిధ పథకాలను పూర్తి స్థాయిలో అంది పుచ్చుకోవడానికి సహకరించాలని 1000 పిరియడ్ సేవలను అంగన్వాడీల నుండి అంది పుచ్చుకోవాలని పౌష్టికాహారాన్ని అందరూ తీసుకోవడం పెరటి కోళ్ల పెంపకము కిచెన్ గార్డెన్ మొదలైన కార్యక్రమాలను చేపట్టేటట్లు మహిళలను చైతన్య పరచాలని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపిఎం వి ప్రభాకర్ రిసోర్స్ పర్సన్ లు రేణుక శ్రీ గౌరీ రంగారావు పాల్గొన్నారు.

కవయిత్రి మొల్లమాంబను స్ఫూర్తిగా తీసుకోవాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జ్ఞాన సముపార్జన కొందరికే సొంతం కాదని, కృషి పట్టుదల ఏకాగ్రత వుంటే ఎవరైనా జ్ఞానాన్ని పొందవచ్చని కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ ద్వారా తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి తెలిపారు. ప్రాచీన తెలుగు కవయిత్రి మొల్లమాంబ జయంతి సందర్భంగా బుధవారం కలెక్టరు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మొల్లమాంబ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15వ శతాబ్దంలో శ్రీకృష్ణదేవరాయలు కాలంలో జీవించిన ఆమె తన దైవభక్తి పద్య కవిత్వంతో ఎంతోపేరు తెచ్చుకున్నదని చెప్పారు. కుమ్మరి శాలివాహన సామాజిక వర్గానికి చెందిన ఆమె అపార జ్ఞానంతో మొల్ల రామాయణం రచించారని చెప్పారు. ఈనాడు ప్రభుత్వం కుమ్మరి శాలివాహనులకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. బి.సి. సంక్షేమ శాఖ ఉప సంచాలకులు కె.రాజేశ్వరి మాట్లాడుతూ కవయిత్రి మొల్ల రచించిన రామాయణం మొల్లరామాయణంగా ప్రసిద్ధి చెందించన్నారు. ఆమె పద్య కావ్యాలు సరళంగా అందరికీ అర్థమయ్యేలా వుండేవని చెప్పారు. ఆమె ప్రతిభను, కవిత్వాన్ని శ్రీకృష్ణదేవరాయలు ప్రశంసించారన్నారు. ఇటువంటి మహనీయుల ప్రేరణతో సమాజాభివృద్ధికి ప్రతివారూ కృషి చేయాలన్నారు. కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ అర్జున వెంకటరావు మాట్లాడుతూ తమ సామాజిక వర్గానికి మట్టిపాత్రల తయారీలో ఉపయోగించే కుమ్మరి అవ (కొలిమి) ఏర్పాటుకు గ్రామాలకు బయట స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి, కుమ్మరి శాలివాహన సంక్షేమ సంఘం ఎ.జగదీశ్వరరావు, ఎమ్. సత్యనారాయణ, కె.శేషగిరిరావు, బి.నరసింహం, కె.శ్రీనివాసరావు, డి.అప్పలరాజు, ఎమ్.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

Sugar Free Fitearly | నడివయస్సులకు దివ్య శక్తి ఫిట్ ఎర్లీ | थकावट से सत्वर उपसमन फिट एर्ली

వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?

మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?

దిగులు చెందకండి.

"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.

సోయప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తార్న్, శొంఠి, తులసి, అశ్వగంధ

తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ట వన మూలిక సమ్మిశితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరిక్షించబడి సంతృప్తి కరమైన ఫలితాలను ప్రకటించుకోబడిన ఉపాహారం

ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి

ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179

ఈ-మెయిల్: surampudi43@gmail.com

HERBINDO LABS PRIVATE LIMITED ® HEALTH AND HAPPINESS

Compli

HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa, Street No 16, Amberpet, Hyderabad - 500013, Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

ఘనంగా జరిగిన భాష్యం స్కూల్ జోనల్ స్పోర్ట్స్ మీట్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): స్థానిక అక్కయ్యపాలెం పోర్ట్ స్టేడియం నందు జరిగిన భాష్యం స్కూల్ జోన్ 1 స్కూల్స్ స్పోర్ట్స్ మీట్ అంతర్జాతీయ స్థాయిని తలపించే విధంగా జరిగింది.

భాష్యం విద్యాసంస్థల ఉత్తరాంధ్ర జోనల్ ఇన్చార్జ్ సీఈవో ఎం సత్యం జెడ్. ఈ .ఓ. వెంకట్, జెడ్ఎస్ శ్రీదేవిలు ఈ మీట్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హెచ్ఎం జ్యోతి అథ్లెటిక్ ఛాంపియన్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు తరగతి గదిలో నుంచే ప్రారంభం అవుతుంది అని అన్న అబ్దుల్ కలాం మాటలను గుర్తు చేశారు .రానున్న కాలంలో విద్యార్థులు అందరూ విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని కోరారు. అనంతరం జెడ్.ఈ. ఓ వెంకట్ మాట్లాడుతూ 45 ,55 ,65 మీటర్ల రన్నింగ్ రేస్ ,బాల్ రోల్ రిలే, అప్ అండ్ డౌన్ రిలే ,క్యాప్ అండ్ స్టిక్, రిలే జంపింగ్ నిర్వహించారు. వివిధ ఆటల్లో విజేతలను విద్యార్థులకు ముఖ్య అతిథి చేతుల మీదుగా ట్రోఫీ మరియు సర్టిఫికెట్ల ప్రధానం చేశారు .ఈ కార్యక్రమంలో జోన్ వన్ బ్రాంచెస్ లో ఉన్న ద్వారకా నగర్ ,ఎన్ఏడి ,ఎంవీపీ ,మధురవాడ, రవి నగర్, పెందుర్తి బ్రాంచ్ లకు చెందిన విద్యార్థులు విద్యార్థులు వారి ,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శ్రీ శ్రీ శ్రీ నవ దుర్గా దేవి ఆలయ ప్రాంగణంలో ధ్వజస్తంభ ప్రతిష్ట

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం పురపాలక సంఘం కొత్తవలస ప్రాంతం పరిధిలో గల శ్రీశ్రీశ్రీ నవ దుర్గాదేవి ఆలయ ప్రాంగణంలో ఇటీవల నూతనంగా నిర్మించి నటువంటి దక్షిణ గాలిగోపురం తో పాటు ధ్వజస్తంభం ప్రతిష్ట, మహా కుంభాభిషేక మహోత్సవం కార్యక్రమం శాస్త్రత్తంగా వేద పండితుల సమక్షంలో ఎంతో ఘనంగా నిష్ఠతో నిర్వహిస్తున్న మహా గొప్ప క్రతువునకు ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన మేరకు విచ్చేసిన స్థానిక శాసనసభ్యులు అలజంగి జోగారావు పూజా కార్యక్రమంలో పాల్గొని పూజా కలశమును శిరసుపై పెట్టుకుని పండితులతో పాటు గాలి గోపురంపైన ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ మహా విశిష్టమైన కార్యక్రమంలో తనను భాగస్వాములు చేసినందుకు ఆలయ కమిటీ పెద్దలకు, భక్తులకు అందరికీ ఎమ్మెల్యే పేరు పేరున ధన్యవాదాలు తెలియజేస్తూ అమ్మవారి కృపా కటాక్షం ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్యే వేడుకున్నారు. ఈ మహాక్రతువు నిర్వహిస్తున్న వేద పండితుల యొక్క దివ్యాశీస్సులను ఎమ్మెల్యే స్వీకరించి వచ్చే ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వాన మళ్లీ వైసిపి ప్రభుత్వం ఏర్పాటు కావాలని కోరుతూ అందుకు అమ్మవారి ఆశీస్సులను తీసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, జిల్లా పార్టీ జనరల్ సెక్రెటరీ వెంపలి గురుంరాజు, సీనియర్ నాయకులు ఏజ్జవరపు పోలి నాయుడు, ఆలయ కమిటీ పెద్దలు, సభ్యులు, భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మైనర్ బాలికలపై అత్యాచారం కేసులో ముద్దాయికి యావజ్జీవ కఠిన కారాగార శిక్ష

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ముగ్గురు మైనర్ బాలికల పై అత్యాచారం కేసులో ముద్దాయికి యావజ్జీవ కఠిన కారాగార శిక్ష మరియు జరిమానా గా.12,000 రూపాయలు విధించారు. కట్టని పక్షంలో మరో 3 నెలల సాధారణ జైలు శిక్ష విధించిన పోక్సో కోర్టు, (విశాఖపట్నం.).ఫిర్యాదిదారులకు, బాధితులకు ఖచ్చితమైన న్యాయం జరిగేలా సాక్ష్యాధారాలను సేకరించి, నేర నిరూపణ చేస్తున్న జిల్లా పోలీసులు

మెరుగైన ఫలితాలను ఇస్తున్న ప్రయారిటీ పీ.టీ కేసుల విధానం: జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ

రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లాలోని పోలీసు అధికారులకు ముఖ్యమైన కేసులను ప్రయారిటీ ప్రీతి కేసులు గా పరిగణించి డిఎస్పీ లకు తీవ్రమైన కేసులు , సీఐ లకు, ఎస్సై లకు సాధారణ కేసులను ప్రయారిటీ కేసులు అప్పగించి, ఈ కేసుల్లో శిక్షలు పడే విధంగా దర్యాప్తు చేపట్టాలని జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఆదేశాలిచ్చారు.

ఇలాంటి కేసులు నేర నిరూపణకు తగిన ప్రాథమిక, భౌతిక, సాంకేతిక సాక్ష్యాధారాలను సేకరించి కోర్టు నందు మెజిస్ట్రేట్ గారికి సమర్పించి నేర నిరూపణ చేయాలనే ఉద్దేశ్యంతో కోర్టు మానిటరింగ్ సిస్టం ను జిల్లా ఎస్పీ గారు పర్యవేక్షిస్తున్నారు.

కేసు వివరాలు: నాతవరం పోలీస్ స్టేషన్‌లో తేదీ.06.02.2013 న నమోదైన

కేసులో నిందితుడైన యర్రా సూరిబాబు ఏ గూని సూరిబాబు, (58) తండ్రి అదినారాయణ నాతవరం గ్రామం,మండలానికి చెందిన నిందితుడు ముగ్గురు మైనర్ బాలికల పై అత్యాచారం చేసిన కేసులో యావజ్జీవ కఠినకారాగార శిక్ష మరియు జరిమానా గా రూ.12,000/- విధించారు.

తేదీ 06.02.2013 న సాయంత్రం 07:15 గంటలకు ఫిర్యాది నాతవరం పోలీస్ స్టేషన్ కి వచ్చి ఇచ్చిన ఫిర్యాది ప్రకారం, మూడు రోజుల క్రితం తన రెండవ కూతురు తనకు తెలియజేసిన వివరాల ప్రకారం, యర్రా సూరిబాబు ఏ గూని సూరిబాబు, సాయంత్రం తనకు, మరో ఇద్దరు మైనర్ బాలికలకు చాక్లెట్లు, బిస్కెట్లు ఇచ్చి తన ఇంటి మేడ పైకి తీసుకెళ్లి మైనర్ బాలికలను అత్యాచారం చేసి అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఈ విషయమై పిల్లలను విచారించగా, ఇది వాస్తవమని వారు తెలిపారు. మైనర్ బాలిక తల్లి తగు చర్య నిమిత్తం పోలీసులకు ఫిర్యాదు చేసింది.ఈ కేసును అప్పటి నాతవరం ఎస్సై పి.రమేష్ దర్యాప్తు పూర్తి చేసి నిందితుడిని అరెస్ట్ చేసి, న్యాయస్థానంలో ఆభియోగపత్రం దాఖలు చేశారన్నారు. ఈ కేసును గౌరవనీయులైన రాష్ట్ర డిజిపి కె.వి.రాజేంద్రనాథ్ రెడ్డి వారి ఆదేశాల మేరకు ప్రయారిటీ కేసుల్లో భాగంగా ఈ కేసును జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఆధ్వర్యంలో విచారణ జరపడం అయినది. తదుపరి విచారణ పూర్తయిన తర్వాత పోక్సో కోర్టు, విశాఖపట్నం న్యాయమూర్తి జి.ఆనందిని ముద్దాయి కి పై తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ అత్యాచారం కేసులో అడిషనల్ పీ.పి కరణం కృష్ణ వారి వాదనలు సమర్థిస్తూ పోక్సో కోర్టు, విశాఖపట్నం ఈ తీర్పును వెల్లడించారు.

జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ నిందితుడికి శిక్ష పడే విధంగా దర్యాప్తు నిర్వహించిన ఎస్సై పి.రమేష్ మరియు వాదనలు వినిపించిన అడిషనల్ పీ.పీ కరణం కృష్ణ , సకాలంలో సాక్షులను కోర్టులో హాజరు పరిచిన నాతవరం పోలీసులు మరియు కోర్టు మానిటరింగ్ సెల్ సిబ్బందికి అభినందించిన జిల్లా ఎస్పీ.

ఎల్ఐపీఈ ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో స్పెషల్ క్యాంప్ ముగింపు సభ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్‌లో ముగింపు సభా అంగ రంగ వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా పెట్రోలియం యూనివర్సిటీ డైరక్టర్ prof.shalivahanగారు ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ 7 రోజులు నిర్వహించిన కార్యక్రమాలు పిపిటిలో వీక్షించి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్‌ని అభినందించి ఇలాగే ప్రతీ ఏడాది ఇంకా చక్కని కార్యక్రమాలు చేయాలి అని కొనియాడాడు. అనంతరం హెచ్ఎం మాట్లాడుతూ ఈ కార్యక్రమాలు మా విద్యార్థులకు, విలేజ్ లో ఉన్న నాయకులకు ఎంతో

ఉపయోగ పడ్డాయి అని ప్రశంసలు కురిపించారు.

మార్చి 18 నుండి పదోతరగతి పరీక్షలు

విజయనగరం: జిల్లాలో పదో తరగతి పరీక్షల సజావుగా నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్‌కుమార్ వెల్లడించారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టామన్నారు. మార్చి 18వ తేదీ నుంచి జిల్లాలోని 129 కేంద్రాల్లో పరీక్షలు జరుగుతాయని ఇందులో మొత్తం 27,178 మంది విద్యార్థులు హాజరుకానున్నట్టు పేర్కొన్నారు. వీరిలో 23,828 మంది విద్యార్థులు రెగ్యులర్ విద్యార్థులు కాగా 3350 మంది ప్రైవేటు విద్యార్థులు వున్నట్టు చెప్పారు. పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపడుతున్నామని, తగిన వర్షిచర్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద తాగునీరు, ప్రాథమిక చికిత్స తదితర ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ప్రతిరోజూ ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్ష ప్రారంభమైన సమయం నుంచి అరగంట వరకు అంటే ఉదయం 10 గంటల వరకు పరీక్ష కేంద్రంలోకి విద్యార్థులను అనుమతిస్తారని

చెప్పారు. పది గంటల తర్వాత అభ్యర్థులెవరినీ లోనికి అనుమతించరని స్పష్టంచేశారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకునేందుకు తగినన్ని ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని, హాల్‌టిక్కెట్ చూపినట్లయితే బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేందుకు అనుమతిస్తారని చెప్పారు. జిల్లాలో పదోతరగతి పరీక్షల నిర్వహణకు చేసిన ఏర్పాట్లపై జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్‌కుమార్ బుధవారం తమ కార్యాలయంలో మీడియా సమావేశంలో వెల్లడించారు.

పదో తరగతి పరీక్షల హాల్ టిక్కెట్ పొందిన అభ్యర్థులంతా తమ పేరు, పుట్టినతేదీ, ఫొటో, సబ్జెక్టులు మొదలైన అన్ని వివరాలను నిశితంగా ధృవీకరించాలని, ఏదైనా వ్యత్యాసం ఉన్నట్లయితే పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని లేదా ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి తప్పనిసరిగా హాల్‌టిక్కెట్ తీసుకువెళ్లాల్సి ఉంటుందని, హాల్‌టిక్కెట్ తీసుకెళ్లడంలో విఫలమైతే పరీక్షలు రాసేందుకు అనుమతించరని చెప్పారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144వ సెక్షన్ విధించనున్నట్టు చెప్పారు. పరీక్ష పూర్తయ్యే వరకు విద్యార్థులను బయటకు వెళ్లేందుకు అనుమతించరని చెప్పారు. ప్రశ్నపత్రాలు బయటకు పంపే వీలులేకుండా అన్ని ప్రశ్నపత్రాలకు క్యు.ఆర్. కోడ్ ఏర్పాటు చేశామని ఎక్కడి నుంచి బయటకు వెళ్లింది సులువుగా తెలుసుకోగలమన్నారు. విద్యార్థులు తమ వెంట పరీక్ష రాసేందుకు అవసరమైన పెన్ను, పెన్సిల్ వంటి స్టేషనరీ సామాగ్రి తెచ్చేందుకు అనుమతి ఇస్తామన్నారు.

పదో తరగతి పరీక్షలకు సంబంధించిన సమాచారాన్ని తెలిపే నిమిత్తం తమ కార్యాలయంలో 9000945346 మొబైల్ నెంబరుతో ఒక హెల్పులైన్ ఏర్పాటు చేశామని, కార్యాలయ వేళల్లో ఫోన్ చేసి సమాచారం తెలుసుకోవచ్చన్నారు.

అక్కయ్యపాలెం 80 ఫీట్ రోడ్డు లో ఉచితంగాక్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): గురువారం 43వ వార్డులో అక్కయ్యపాలెం 80 ఫీట్ రోడ్డు లో గౌరి కళ్యాణ మండపం ఎదురుగా, మహారాణి పార్లర్ జంక్షన్ పక్కన, బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ , వైద్యులుచే వారిచే క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ ఉచితంగా చేయబడును. క్యాన్సర్ స్క్రీనింగ్ బస్ లో నిపుణులైన సీనియర్ డాక్టర్స్ చే మెగా వైద్య క్యాన్సర్ ఉచిత కార్యక్రమం జరుగును. క్యాన్సర్ వ్యాధి గురించి మీకు అవగాహన కొరకు , మీ కుటుంబం లో ఎవరైనా క్యాన్సర్ తో బాధపడుతున్న వారు, మీ కుటుంబం లో ఎవరైనా క్యాన్సర్ వచ్చి ఉన్న చో వారి పిల్లలు తప్పనిసరిగా వచ్చి క్యాన్సర్ నిర్ధారణ టెస్టులు చేయించు కో వలసిందిగా మనవి. ఈ కార్యక్రమం బసవతారకం , జంసర్ హాస్పిటల్స్ ఆధ్వర్యం లో జరుగును కావున ఈ సదావకాశాన్ని అందరూ వినియోగించుకోవల సినది కోరుతున్నాము. ఈ కార్యక్రమం గీతం అధ్యక్షులు మతుకుమిల్లి శ్రీధర్ గారి అధ్వర్యం లో జరుగను. కావున ఉత్తర నియోజకవర్గ ప్రజలందరూ ఈ కార్యక్రమానికి వచ్చి సద్వినియోగం చేసుకుంటారని కోరారు.

పేదవాడి సొంతింటికల సాకారం కావాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నవరత్నాల్లో భాగంగా అర్హులైన పేదలందరికీ ఇంటి హక్కు స్థల పట్టాలు అందచేసిన గౌ''లు పార్లమెంట్ సభ్యులు, తూర్పు వైసిపి సమన్వయకర్త ఎంపీ సత్యనారాయణ.

బుధవారం తూర్పు నియోజకవర్గం ఏఎస్ రాజా గ్రౌండ్స్‌లో ఇల్లు పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పీతల గోవింద్ డైరెక్టర్ ఆంధ్రప్రదేశ్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ 22వ వార్డు అధ్యక్షులు.

రండి! దర్శించండి!! తరించండి!!!

శ్రీ దత్తాత్రేయ స్వామి మందిరం

మొగలిచెర్ల - నెల్లూరు జిల్లా



బృందావనార్చన సేవ

తేది: 15 - 03 - 2024 శుక్రవారం

మన మొగలిచెర్ల అవధూత శ్రీదత్తాత్రేయ స్వామి వారి అనంత తప:శక్తి నిక్షిప్తమయున్న బృందావనాన్ని (సమాధి) మీ స్వహస్తాలతో అభిషేకించే

అద్భుత అవకాశం ఇది !! రండి ... పాల్గొనండి . . . తరించండి !!!

గమనిక: బృందావనార్చన సేవ, మార్చి 15 వతేదిన ఉదయం గం 9.30 నిమి॥ లకు ప్రారంభం అవుతుంది.

మరిన్ని వివరములకు సంప్రదించవలసిన నెంబర్ 99 08 97 36 99

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676